# ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ఎగ్జామ్-2008

## PAPER - 1

## జనరల్ స్టడీస్

ప్రశ్నలు : 150
మార్కులు : 150
సమయం : 2 గం.30 ని.
Exam Held On: 20-09-08

1. అంతరిక్షములో మరమ్మత్తు గావించబడిన మొదటి ఉపగ్రహము?
   1. చాలెంజర్
   2. సోలార్ మార్ష్
   3. డిస్కవరీ
   4. పాలప

2. ఒక ఫోటో విద్యుద్ఘటము, ఏ విధమైన మార్పును కల్గించును?
   1. విద్యుచ్ఛక్తిని ఉష్ణశక్తిగా
   2. కాంతిశక్తిని శబ్దశక్తిగా
   3. విద్యుచ్ఛక్తిని కాంతిశక్తిగా
   4. కాంతిశక్తిని విద్యుచ్ఛక్తిగా

3. ఒక నక్షత్రము యొక్క వర్ణము ఈ క్రింది వానిలో దేనిని సూచించును?
   1. పరిమాణము 2. రూపము
   3. ఉష్ణోగ్రత 4. దూరము

4. పరారుణ చెందన ఎర్ర కిరణాల ఆచూకీని తీసిన మొదటి వ్యక్తి?
   1. హర్‌షెల్ 2. రాలీ
   3. హ్యూగెన్స్ 4. మ్యాక్స్‌వెల్

5. ఈ క్రింది వానిలో దేని సహాయంతో ధ్వని తీవ్రత స్థాయిని కొలువ వచ్చును?
   1. హెర్ట్జ్ 2. బెల్
   3. జౌల్స్ 4. ఆంగ్‌స్ట్రామ్

6. ఫ్యూజ్ వైరుగా ఉపయోగించు పదార్థము, ఈ క్రింది వానిలో దేనిని కలిగి ఉండవలెను?
   1. తక్కువ ద్రవీభవన స్థానం
   2. ఎక్కువ ద్రవీభవన స్థానం
   3. ఎక్కువ మృదుత్వం
   4. ఎక్కువ నిరోధకత

7. రేడియోధార్మికత, ఈ క్రింది వానిలో, దేని ధర్మము?
   1. X-కిరణములు
   2. అతినీల లోహిత కాంతి
   3. పరమాణు కేంద్రకము
   4. ఉత్తేజిత ఎలక్ట్రానిక్స్

8. కృత్రిమముగా తయారు చేయబడిన ఉపగ్రహమునందు విద్యుచ్ఛక్తికి ఆధారము?
   1. ఒక డైనమో
   2. సౌర విద్యుద్ఘటములు
   3. థెర్మోపైల్
   4. ఒక చిన్న న్యూక్లియర్ రియాక్టర్

9. భారీ యంత్రములలో స్నేహకముగ, ఈ క్రింది వానిలో, దేనిని ఉపయోగింతురు?
   1. సల్ఫర్ 2. బాక్సైట్
   3. గ్రాఫైట్ 4. ఫాస్ఫోరస్

10. ఒక బైట్ ఈ క్రింది వానిలో దేనికి సమానము?
    1. 2 బిట్స్‌కు 2. 8 బిట్స్‌కు
    3. 16 బిట్స్‌కు 4. 32 బిట్స్‌కు

11. బట్టలను ఉతుకు యంత్రము ఏ పని సూత్రముపై ఆధారపడి పని చేయును?
    1. అపకేంద్రీకరణము 2. తేర్చుట
    3. అభిసర్పణము 4. విసరణము

12. ఈ క్రింది వారిలో, భూమి యొక్క ఆవిర్భావము వాయువుల మరియు ధూళికణజాలముతో ఏర్పడినది అని సూచించినదెవరు?
    1. హెచ్.ఆల్ఫ్‌వెన్ 2. ఒ. ష్మిడ్
    3. ఎఫ్. హోయ్‌లే 4. జేమ్స్ జీన్స్

13. రసాయనికముగా, వంటసోడా ఒక?
    1. బేకర్స్ ఈస్ట్
    2. కాల్షియమ్ ఫాస్ఫేట్
    3. సోడియమ్ బైకార్బొనేట్
    4. సోడియమ్ క్లోరైడ్

14. వాయువు యొక్క సాధారణ నమూనాలో కలిగియుండని గాలి ఏది?
    1. క్లోరిన్ 2. నియోన్
    3. హీలియమ్ 4. కార్బన్ డైయాక్సైడ్

15. ఈ క్రింది వానిలో ఎరువులలో ఉండనటువంటి మూలకం ఏది?
    1. ఫాస్ఫోరస్ 2. నైట్రోజన్
    3. హైడ్రోజన్ 4. క్లోరిన్

16. కెల్విన్ స్కేల్ ప్రకారము, నీరు మరిగే ఉష్ణోగ్రత స్థాయి?
1. 273 2. 373
3. 100 4. 212

17. పచ్చని పండును కృత్రిమముగా పరిపక్వీకరణము చేయుటకు ఉపయోగించు వాయువు?
1. ఈథేన్ 2. ఎథిలిన్
3. ఎసిటిలిన్ 4. కార్బన్ డయాక్సైడ్

18. సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఇచ్చట కలదు?
1. లక్నో 2. బెంగళూరు
3. అలహాబాద్ 4. హైదరాబాద్

19. ప్లాస్టిక్ టేప్ రికార్డరు టేప్‌లపై పూతగా పూయబడు పదార్థము ఏది?
1. మెగ్నీషియమ్ ఆక్సైడ్
2. జింక్ ఆక్సైడ్
3. ఐరన్ సల్ఫేట్
4. ఐరన్ ఆక్సైడ్

20. టైఫాయిడ్‌కి సర్వసాధారణముగా ఉపయోగించు మందు
1. ఒక సల్ఫాడ్రగ్
2. క్లోరోమైసిటిన్
3. క్లోరోక్విన్
4. ఆస్కార్బిక్ ఆసిడ్

21. చమురు క్షేత్రములలో, చమురు, నీరు, గాస్, ఈ క్రింది వానిలో ఏ ఆరోహణ క్రమంలోఉండును?
1. గాస్, చమురు, నీరు
2. చమురు, గాస్, నీరు
3. నీరు, చమురు, గాస్
4. నీరు, గాస్, చమురు

22. ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఇచ్చట కలదు
1. కోల్‌కతా 2. కటక్
3. ముంబై 4. న్యూ డిల్లీ

23. రసాయనిక చర్యల ద్వారా ఇంకను విచ్ఛిత్తిని కలిగింపబడని పదార్థము?
1. వెండి 2. చక్కెర
3. నీరు 4. గాలి

24. మొదటి సారిగా కృత్రిమముగా తయారు చేయబడిన జీవ సమ్మేళనము?
1. మిథేన్ 2. బెంజీన్
3. గ్లూకోస్ 4. యూరియా

25. కృత్రిమ సిల్క్‌ను ఈ విధముగా కూడా పిలువ వచ్చును?
1. నైలాన్ 2. రేయాన్
3. డెక్రాన్ 4. ఫైబర్ గ్లాస్

26. సూర్య కాంతిలో గులాబీ పువ్వు ఎరుపు రంగులో కనిపించును. అదే గులాబీ పువ్వు ఆకు పచ్చని కాంతిలో ఏ రంగులో కనిపించును?
1. నలుపు
2. పసుపుపచ్చ
3. ఆకుపచ్చ
4. ఎరుపు

27. ఆకునందలి బాహ్యాచర్మముపై గల అనేక సూక్ష్మ రంధ్రములను ఏమని పిలిచెదరు?
1. పత్రరంధ్రములు
2. వాయురంధ్రములు
3. జలరంధ్రములు
4. ఛిద్రములు

28. ఈ క్రింది వానిలో, 14 సం. వయస్సులోపు బాలబాలికల పెరుగుదలకు అతి ముఖ్యమైనది ఏది?
1. కొవ్వు
2. పాలు
3. విటమినులు
4. ప్రోటీన్‌లు

29. ఈ క్రింది వానిలో, మొక్కలలో జీవ సంబంధ పదార్థములు దేని ద్వారా చేరవేయబడును?
1. దారువు
2. పోషక కణజాలము
3. తంతువు/ నార
4. కలప

30. నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనిటిక్ రిసోర్సెస్ ఏర్పాటై ఉన్నది?
1. జమ్మూ 2. షిల్లాంగ్
3. న్యూ ఢిల్లీ 4. బెంగళూరు

31. సర్వసామాన్యముగ గ్రహించబడే రక్తపు గ్రూప్?
1. ఎబి 2. ఎ
3. బి 4. ఒ

32. ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఎర్పాటై ఉన్నది?
1. నైజీరియా 2. మెక్సికో
3. ఆస్ట్రేలియా 4. ఫిలిప్పైన్స్

33. సిరా రక్తమును ఆక్సిజెనేషన్ కొరకు ఊపిరితిత్తులకు చేరవేయుబడునది?
1 పుప్పుస సిరలు
2. పుప్పుస ధమనులు
3. కుడి జఠరిక
4. మహా సిర

34. ఆహారములో అయోడిన్ లోపము వలన సంభవించునది?
   1. మహాకాయము
   2. జడవామనుడు
   3. విస్తరించిన అవటు గ్రంథి
   4. చిన్న అవటుగ్రంథి
35. ఈ క్రింది వానిలో జననము/ పుట్టుకతోనే లోపమువలన కలుగ చేయునది ఏది?
   1. టెరటోజెన్స్
   2. పాతోజెన్స్
   3. మ్యూటాజెన్స్
   4. అబార్టోజెన్స్
36. ఈ క్రింది వానిలో, ఆభరణముల తయారీలో ఉపయోగించు సముద్ర జంతువులు ఏవి?
   1. సముద్ర చేప
   2. శైవలాలు
   3. ప్రవాళములు
   4. జీవకములు
37. చెవి ఎముకల మొత్తము
   1. 8 2. 6
   3. 4 4. 2
38. ఆవరణ శాస్త్రము యొక్క క్రియాత్మక ప్రమాణము?
   1. జనాభా
   2. జీవావరణము
   3. జీవి
   4. ఆవరణ వ్యవస్థ
39. ఈ క్రింది వాని ఏ ఔషధము/ మందును మలేరియా నిర్మూలనకు మరియు వ్యాప్తిని అరికట్టుటకు ఉపయోగింతురు?
   1. హెటరోజిన్
   2. క్లోరోక్విన్
   3. పైపర్‌జిన్
   4. రెసోరిసినాల్
40. జీవి అంగక్రమ నిర్మాణ వ్యవస్థ అధ్యయనమును ఏమందురు?
   1. శరీర నిర్మాణ శాస్త్రము
   2. కణ శాస్త్రము
   3. కణజాల శాస్త్రము
   4. శరీర ధర్మశాస్త్రము
41. సాహిత్యములో, 2007 సంవత్సరము, నోబెల్ బహుమతి విజేత?
   1. ఆల్‌బర్ట్ ఫెర్ట్
   2. ఎరిక్ మెస్కిన్
   3. డోరిస్ లెస్సింగ్
   4. గెర్‌హార్డ్ ఎర్టల్
42. సార్క్ 14వ శిఖరాగ్ర సమావేశము జరిగినది?
   1. 5-6 మార్చి, 2007లో
   2. 3-4 ఏప్రిల్, 2007లో
   3. 12-14 నవంబరు, 2007లో
   4. 10-11 డిశంబరు, 2007లో
43. యూరోపియన్ యూనియన్ నందలి సభ్య దేశాల సంఖ్య?
   1. 21 2. 23
   3. 25 4. 27
44. మహాత్మాగాంధీ అంతర్జాతీయ అవార్డు 2008ని, సమన్వయము కలిగించుటకు మరియు శాంతికి, ఈ క్రింది వారిలో ఎవరికి ఇవ్వబడినది?
   1. వంగరి మాతై
   2. నెల్సన్ మండేలా
   3. శ్యామ్ బెనెగల్
   4. జాన్ బాన్‌విల్లే
45. కామన్ వెల్త్ ప్రభుత్వాధి నేతల (సి.హెచ్.ఒ.జి.ఎమ్.) సమావేశములు ఎంత కాలమునకు ఒకసారి జరుపబడును?
   1. ఆరు నెలలకు
   2. ఒక సంవత్సరమునకు
   3. రెండు సంవత్సరములకు
   4. మూడు సంవత్సరములకు
46. వింబుల్డన్ మహిళల సింగల్స్ టైటిల్ 2008 విజేత?
   1. వీనస్ విల్లియమ్స్
   2. సెరీనా విల్లియమ్స్
   3. డినారా సఫీనా
   4. అనా ఐవనోవిక్
47. డి.ఎల్.ఎఫ్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐ.పి.ఎల్.) టైటిల్ విజేత?
   1. కోలకతా నైట్ రైడర్స్
   2. ముంబై ఇండియన్స్
   3. చెన్నై సూపర్ కింగ్స్
   4. రాజస్తాన్ రాయల్స్
48. పంతొమ్మిదవ (19వ) కామన్ వెల్త్ క్రీడలు 2010 ఇచ్చట జరుగనున్నది?
   1. లండన్ 2. సిడ్నీ
   3. న్యూ ఢిల్లీ 4. కొలంబో
49. ఐ.సి.సి. క్రికెట్ ప్రపంచ కప్ 2007 చాంపియన్?
   1. ఇండియా 2. శ్రీలంక
   3. ఆస్ట్రేలియా 4. ఇంగ్లండ్
50. తొంబైఐదవ (95వ) సైన్స్ కాంగ్రెస్ జరిగినది?
   1. హైదరాబాద్‌లో
   2. విశాఖపట్నంలో
   3. కాన్పూరులో
   4. తిరువనంతపురంలో

51. ఈ క్రింది వాటిలో, ఉత్తర యూరోపియన్ గ్యాస్ పైపులైను వ్యవహారము ఏ ఏ దేశముల మధ్య జరిగినది?
   1. జర్మనీ మరియు రష్యా
   2. రష్యా మరియు పోలెండ్
   3. ఫ్రాన్స్ మరియు జర్మనీ
   4. జర్మనీ మరియు పోలెండ్

52. సమాచార హక్కు 2005ను ఈ క్రింది వానిలో పాతదైన ఏ సంవత్సరపు సమాచార స్వేచ్ఛ హక్కుకు బదులుగా చేయబడినది?
   1. 2000   2. 2001
   3. 2002   4. 2003

53. ధ్వని వేగాధిక గస్త క్షిపణి, బ్రహ్మోస్‌ను సంయుక్తముగా ఇండియా, ఏ ఇతర దేశముతో కలిసి అభివృద్ధి పరచబడినది?
   1. ఫ్రాన్స్   2. రష్యా
   3. యు.ఎస్.ఎ.   4. జర్మనీ

54. బాగ్లిహార్ ప్రాజెక్ట్ విషయములో, ఇండియాకు, ఏ దేశముతో వివాదము కలదు?
   1. నేపాల్   2. చైనా
   3. బంగ్లాదేశ్   4. పాకిస్తాన్

55. గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐ.ఎన్.ఎస్. బియాస్‌ను నియోగించినది?
   1. కోల్‌కత్తాలో   2. పారాదీప్
   3. ముంబైలో   4. విశాఖపట్టములో

56. ఇండియాలో మొదటి సంచార న్యాయ స్థానమును ప్రారంభించినది?
   1. ఆల్వర్, రాజస్థాన్‌లో
   2. చిత్రకూట్, ఉత్తర ప్రదేశ్‌లో
   3. మెహత్, హరియాణాలో
   4. ఆన్‌గ్లాంగ్, అస్సాంలో

57. లా కమీషన్ 18వ అధ్యక్షులు?
   1. వి.ఆర్. క్రిష్ణ అయ్యర్
   2. ఎ.ఆర్. లక్ష్మణన్
   3. ఎమ్.ఎమ్. పూంచీ
   4. వి.కె.దుగ్గల్

58. ఇండియా, ఆర్కిటిక్ ప్రదేశమునకు మొదటి సారిగా శాస్త్రీయ సాహస యాత్రను ప్రారంభించిన తేది?
   1. జనవరి 25, 2007
   2. ఏప్రిల్ 20, 2007
   3. సెప్టెంబర్ 15, 2007
   4. ఆగస్ట్ 3, 2007

59. మొదటి సారిగా నేషనల్ వాటర్ అవార్డ్ విజేత?
   1. హేమ్ దత్త
   2. పొపాట పవార్
   3. రామ్ మోహన్
   4. జైప్రకాశ్ జైస్వాల్

60. జాతీయ భూసంస్కరణల కౌన్సిల్ ఏర్పాటైన తేది?
   1. ఏప్రిల్ 16, 2007
   2. మే 21, 2007
   3. అక్టోబర్ 29, 2007
   4. డిశంబర్ 29, 2007

61. మొదటి సారిగా ఇండియా–రష్యా–చైనా ముక్కోణపు వ్యాపారపు సదస్సు జరిగినది?
   1. న్యూ ఢిల్లీ   2. మాస్కో
   3. బీజింగ్   4. గౌహతి

62. బాన్ కి–మూన్ ఐక్య రాజ్య సమితి సెక్రటరీ–జనరల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినది?
   1. జూలై 1, 2006 నుండి
   2. జనవరి 1, 2007 నుండి
   3. జూలై 1, 2008 నుండి
   4. జనవరి 1, 2008 నుండి

63. ఇండియా యొక్క కమ్యూనికేషన్/ వార్తా సౌకర్యాల ఉపగ్రహము ఇన్‌సాట్–4బి ఎక్కడ నుండి ప్రయోగించబడినది?
   1. తుంబ   2. బైకనూర్
   3. శ్రీహరికోట   4. ఫ్రెంచ్ గయానా

64. సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఇచ్చట కలదు?
   1. వెస్ట్ బెంగాల్
   2. ఒరిస్సా
   3. గుజరాత్
   4. ఆంధ్రప్రదేశ్

65. ఉరుగ్వే రౌండ్ చర్చలతో నిర్మింపబడిన సంస్థ?
   1. పెట్టుబడులపై బహుముఖ ఒప్పందము
   2. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ
   3. అంతర్జాతీయ ద్రవ్య నిధి
   4. ప్రపంచ వాణిజ్య సంస్థ

66. సూర్యుని గ్రహగతిలో 10వ గ్రహమును కనుగొనినట్లు ప్రకటించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశమునకు చెందిన వారు?
   1. యు.ఎస్.ఎ   2. రష్యా
   3. ఫ్రాన్స్   4. ఇండియా

67. కాంగో రాజధాని?

1. అక్రా 2. ఢిలీ

3. బిసో 4. బ్రజవిల్

68. ఐక్యరాజ్య సమితి యొక్క ప్రపంచ శరణార్థుల రోజు?

1. మే 21 2. జూన్ 20

3. జూలై 19 4. ఆగస్ట్ 18

69. ఇటీవల వైమానిక దళము (ఇండియన్ ఏర్‌ఫోర్స్) లోనికి ప్రవేశ పెట్టబడిన అత్యాధునిక జెట్ ట్రైనర్ ఎయిర్ క్రాఫ్ట్ ఏది?

1. జాగోర్ 2. గోర్ష్‌కోవ్

3. మిరాజ్-2000 4. హాక్-132

70. ఆస్కార్ బహుమతిని, 80వ వార్షిక (అకాడమి) బహుమతులలో గెలుచుకొన్న ఉత్తమ చలన చిత్రము?

1. ఎలిజబెత్ : ది గోల్డన్ ఏజ్

2. ది బార్న్ అల్టిమేటమ్

3. నొ కంట్రీ ఫార్ ఓల్డ్ మ్యాన్

4. మైఖేల్ క్ల్యాటన్

71. జూలై 2008లో ద్రవ్యోల్బణ వార్షిక పెరుగుదల అంచనా నూతన స్థాయి అయిన 2.2 మిలియన్ల శాతమును తాకిన దేశము?

1. సూడాన్ 2. నైజీరియా

3. జాంబియా 4. జింబాబ్వే

72. జపాన్‌లో, జూలై, 2008లో జి-8 శిఖరాగ్ర సమావేశము జరిగిన స్థలము?

1. హొక్కైడో 2. ఒసాకా

3. క్యోటో 4. యోకోహామా

73. ఆర్కిటిక్ ప్రాంతములో హిమాద్రి అను మొదటి భారత దేశపు పరిశోధనా కేంద్రమును ప్రారంభించిన రోజు?

1. ఏప్రిల్ 20, 2008

2. మే 10, 2008

3. జూన్ 2, 2008

4. జూలై 1, 2008

74. ఆంధ్ర ప్రదేశ్‌లో జూలై 2008 నాటికి 100 శాతము అక్షరాస్యతను సాధించిన గ్రామము?

1. కుకునూరు, ఖమ్మం జిల్లా

2. సొవ్వా, విశాఖపట్నం జిల్లా

3. ఆత్మకూరు, అనంతపురం జిల్లా

4. చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా

75. విద్యా తరంగాలు అను రేడియో కార్యక్రమము, ఈ క్రింది వారిలో, ఎవరి కొరకు ప్రసారము చేయబడుచున్నది?

1. పాఠశాల విద్యార్థుల కొరకు

2. పాఠశాల అధ్యాపకుల కొరకు

3. కళాశాల మరియు విశ్వవిద్యాలయ విద్యార్థుల కొరకు

4. వ్యవసాయ దారుల కొరకు

76. కిసాన్ కాల్ సెంటరు టెలిఫోన్ నెంబరు?

1. 1661 2. 1515

3. 1441 4. 1551

77. జూలై 2008లో షాహెబ్-3 అనుక్షిపణిని పరీక్షించినది?

1. పాకిస్తాన్ 2. ఇజ్రైల్

3. ఇరాన్ 4. ఇరాక్

78. లోక సభలో జూలై 22, 2008 న జరిగిన విశ్వాస/ఓటింగ్ పరీక్షలో క్రమానుసారముగ పొందిన 'AYES' మరియు 'NOES' ఓట్ల సంఖ్య ?

1. 257 మరియు 252

2. 275 మరియు 256

3. 279 మరియు 257

4. 281 మరియు 259

79. నేపాల్ యొక్క ఎన్నుకోబడిన మొట్టమొదటి అధ్యక్షుడు?

1. గిరిజా ప్రసాద్ కోయిరాలా

2. పరమానంద ఝా

3. డా. రామ్ బరాన్ యాదవ్

4. రామరాజ ప్రసాద్ సింగ్

80. బర్డ్స్ నెస్ట్ అనే పేరు గల స్టేడియము ఉన్నది?

1. ఏథెన్స్‌లో

2. బీజింగ్‌లో

3. సియోల్‌లో

4. సిడ్నీలో

81. ప్రాంతీయముగా మొహంజదారో యొక్క నామము?

1. మౌండ్ ఆఫ్ ది గ్రేట్

2. మౌండ్ ఆఫ్ ది లివింగ్

3. మౌండ్ ఆఫ్ ది సర్వైవర్

4. మౌండ్ ఆఫ్ ది డెడ్

82. కుషాణుల రాజవంశస్థులలోని రాజు పేరు ఏది?

1. కాడ్‌ఫిసెస్-1 2. ఉగ్రసేన

3. విక్రమాదిత్య 4. పుష్యమిత్ర

83. విక్రమాదిత్య అను బిరుదాంకితుడు

1. అశోకుడు 2. కనిష్కుడు

3. సముద్రగుప్తుడు 4. చంద్రగుప్తుడు-2

84. హరప్పన్ నాగరికతలో గొప్పదైన ధాన్యాగారము ఏర్పాటు చేయబడి ఉన్నది ఎక్కడ?

1. రోపర్ 2. హరప్పా

3. కలిబంగన్ 4. మొహంజోదారో

85. అలెగ్జాండరు ఇండియాపై దండ యాత్ర చేసినది?

1. 327 బి.సి. 2. 303 బి.సి.

3. 302 బి.సి. 4. 298 బి.సి.

86. ఈ క్రింది వానిలో, ఏ ప్రాంతములో, అశోకుని ప్రధానమైన ప్రభుత్వ శిలాశాసనములు ఏర్పాటై ఉన్నవి?

1. గిర్నార్ 2. అలహాబాద్
3. బరావర్ 4. ఢిల్లీ

87. మగధలో వెనువెంటనే, మౌర్యుల ఉత్తరాధికారులెవరు?

1. శాతవాహనులు 2. కుషాణులు
3. సుంగులు 4. పాండ్యులు

88. విజయనగర సామ్రాజ్యము యొక్క అవశేషాలను ఎక్కడ చూడవచ్చును?

1. బీజాపూర్ 2. హంపీ
3. బరోడా 4. గోల్కొండ

89. మూడవ పాణిపట్టు యుద్ధముతో మరాఠీలను ఓడించినదెవరు?

1. ఆంగ్లేయులు 2. రుహెలాలు
3. ఆఫ్ఘన్‌లు 4. మొగలులు

90. రామానుజుడు బోధించినది?

1. అహింస 2. భక్తి
3. జ్ఞానము 4. వేదములు

91. బంకిం చంద్ర ఛటోపాధ్యాయుడు ఆనందమఠ్‌ను రచించిన సంవత్సరము?

1. 1882 2. 1885
3. 1892 4. 1895

92. సెప్టెంబరు 2, 1946లో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వమును మొదటిసారి ప్రతిపాదించినది?

1. సైమన్ కమీషన్
2. క్రిప్స్ మిషన్
3. వావెల్ ప్లాన్
4. క్యాబినెట్ మిషన్ ప్లాన్

93. మహమ్మదన్ ఆంగ్లో – ఓరియంటల్ డిఫెన్స్ అసోసియేషన్ (1893) ని ప్రారంభించినది?

1. బద్రుద్దిన్ త్యాబ్‌జి
2. టి. బెక్
3. ఎ.ఎస్. సామ్యూల్‌సన్
4. సయ్యద్ అహమ్మద్ ఖాన్

94. బ్రిటిష్‌వారు, హంటర్ కమీషన్‌కు దేనిని పరిశోధన చేయుటకు ఏర్పాటు చేసినారు?

1. చౌరీ–చౌరా సంఘటన
2. బర్డోలీ సత్యాగ్రహము
3. జలియన్ వాలా బాగ్ దుర్ఘటన
4. ఖిలాఫత్ ఆందోళన

95. ఈ క్రింది వానిలో, దేనికి వ్యతిరేకముగా సెప్టెంబరు 20, 1932లో మహాత్మాగాంధీ ఏర్వాడ జైలునందు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టెను?

1. రామ్‌సే మెక్‌డొనాల్డ్ కమ్యూనల్ అవార్డ్ వలన
2. సత్యాగ్రహిలను బ్రిటిష్‌వారు అణిచివేయుట వలన
3. గాంధీ–ఇర్విన్ పాక్ట్/ ఒడంబడిక అతిక్రమించుట వలన
4. కలకత్తాలో కమ్యూనల్ కలహముల వలన

96. డైరెక్ట్ యాక్షన్ డే/ ప్రత్యక్ష పోరాటము రోజు, హిందూ–ముస్లింల కలహముల వలన అసాధారణ రక్తపాతము జరిగిన చోట?

1. ఢిల్లీ 2. బాంబే
3. ఢాకా 4. కలకత్తా

97. మహదేవ గోవింద రానడే, ఈ క్రింది వానిలో, దేనిలో సభ్యుడు?

1. ఆర్య సమాజము
2. ప్రార్థనా సమాజము
3. ఇండియా లీగ్
4. థియసాఫికల్ సొసైటీ

98. కలకత్తా నుండి ఢిల్లీకి రాజధానిని మార్చుటకు ప్రతిపాదన చేసిన, ఇండియా గవర్నరు–జనరల్ ఎవరు?

1. లార్డ్ హేస్టింగ్స్
2. లార్డ్ క్యానింగ్
3. లార్డ్ హార్డింగ్–2
4. లార్డ్ కర్జన్

99. ఈ క్రింది వానిలో ఏ తరగతికి చెందినవారు భారత జాతీయ ఉద్యమములో అతి తక్కువగా పాలుపంచుకొన్నారు?

1. రాజ్యాధినేతలు/ రాజులు
2. ప్రభుత్వ అధికారులు
3. కర్షకులు
4. పెట్టుబడి దారులు

100. ఈ క్రింది వారిలో, లోక్‌హితవాది అని పిలువబడిన జాతీయ నాయకుడు ఎవరు?

1. లాలా లజపత్ రాయ్
2. విష్ణు కృష్ణ చిప్లుంకర్
3. గోపాల్ హరి దేశ్‌ముఖ్
4. మోతీలాల్ నెహ్రూ

101. స్వదేశీ ఉద్యమ కాలములో, ప్రఖ్యాతి గాంచిన బెంగాల్ కెమికల్ స్వదేశీ స్టోర్స్‌ను ఏర్పాటు చేసినది?

1. పి.సి.రోయ్
2. ఆనందమోహన్ బోస్
3. అశ్వినీ కుమార్ దత్
4. రవీంద్ర నాథ్ టాగూర్

102. గాంధీజీ మొదటి సారిగా సత్యాగ్రహ ప్రచారమును ప్రారంభించినది?
1. బర్డోలి 2. బరోడా
3. దండి 4. చంపారన్

103. ఈ క్రింది వారిలో, గాంధీజీ యొక్క కాన్షియన్స్-కీపర్ అని ఎవరిని పిలిచెదరు?
1. సి. రాజగోపాలాచారి
2. జి.కె. గోఖలే
3. లాలా లజపత్ రాయ్
4. మదన్ మోహన్ మాలవీయా

104. స్టాఫర్డ్ క్రిప్స్, ఈ క్రింది వానిలో, ఎందులో సభ్యుడు?
1. కన్‌సర్వేటివ్ పార్టీ
2. లిబరల్ పార్టీ
3. లేబర్ పార్టీ
4. అధికార శ్రేణి

105. భారత దేశములో ఆంగ్లభాషను ప్రవేశ పెట్టిన గవర్నర్-జనరల్ ఎవరు?
1. లార్డ్ హేస్టింగ్స్
2. లార్డ్ బెంటింక్
3. లార్డ్ కర్జన్
4. లార్డ్ రిప్పన్

106. గాలిలో తేమను కొలుచుటకు ఉపయోగించు సాధనము?
1. థర్మామీటరు
2. బారోమీటరు
3. హైడ్రోమీటరు
4. హైగ్రోమీటరు

107. ఈ క్రింది వానిలో, మంచు తుఫానులు దేని లక్షణము?
1. సమశీతోష్ణ ప్రాంతము
2. అంటార్కిటిక్ ప్రాంతము
3. భూమధ్యరేఖా ప్రాంతము
4. ఉష్ణమండల ప్రాంతము

108. కొన్ని ప్రాంతాల వాతావరణములో అత్యధిక వేగముతో ఎత్తుగ గిరగిర తిరుగు గాలి పంథాను ఏమందురు?
1. జెట్‌స్ట్రీమ్
2. చక్రవాతము
3. ప్రతిచక్రవాతము
4. రుతుపవనములు

109. గాలి ప్రయాణించు మార్గములో పర్వతములు ఏర్పడి ఉండుట వలన కలుగు వర్షపాతమును ఏమని పిలిచెదరు?
1. చక్రవాత వర్షపాతము
2. క్షితిజ సమాంతర వహన వర్షపాతము
3. పర్వతీయ వర్షపాతము
4. సంవహన వర్షపాతము

110. సరస్సులను పూడ్చుట వలన ఏర్పడు మైదానములను ఏమందురు?
1. పెనిప్లైన్స్
2. ఒండలి మైదానములు
3. వరద మైదానములు
4. కర్‌స్ట్ మైదానములు

111. ఇండియా నందలి నల్లరేగడి భూమి ఏ సముదాయమునకు చెందినది?
1. ఒండలి 2. లాటరైట్
3. పోడ్జోల్ 4. చెర్నోజెమ్

112. దేశీయ అమెరికన్-ఇండియనులకు ఇవ్వబడిన పేరు?
1. అమెరిండ్స్ 2. ఆల్పినె
3. బుష్‌మెన్ 4. మెస్టిజోస్

113. ఈ క్రింది వాటిలో, పొడవాటి పింజరాల పత్తని ఎక్కువగా ఉత్పత్తి చేయునది?
1. సుడాన్ 2. చైనా
3. యు.ఎస్.ఎ. 4. ఇండియా

114. ఇండియా, ఈ క్రింది వాటిలో, దేనిని అత్యధికముగా ఉత్పత్తి చేయుచున్నది?
1. జున్ను (చీస్)
2. వెన్న మరియు నెయ్యి (బట్టరు మరియు గీ)
3. పంది మాంసము (పోర్క్)
4. మాంసము (మీట్)

115. ఈ క్రింది వానిలో, ఇనుము దేని నుండి ఎక్కువగ లభించును?
1. లోహ భరితమైన ఉల్కలు
2. ఇనుప పైరెట్స్
3. మాగ్నటైట్
4. హెమటైట్

116. ఈ క్రింది వానిలో ఏ రాష్ట్రము ద్వారా కర్కట రేఖ వెళ్ళు చున్నది?
1. బీహార్
2. జార్ఖండ్
3. హిమాచల ప్రదేశ్
4. జమ్మూ మరియు కాశ్మీర్

117. అరేబియన్ సముద్రము నందలి ఏ ప్రాంతపు దీవులు మినికాయ్ దీవులుగా పేరొందినవి?
1. తూర్పు 2. పశ్చిమ
3. ఉత్తర 4. దక్షిణ

118. ఈ క్రింది వానిలో, ఇండియాలో, ఏ ప్రాంతములో, పొడి చలి కాలమును ఎదురు చూడవచ్చును?
1. బెంగాల్ మైదాన ప్రాంతములో
2. తమిళనాడులో
3. జమ్ము మరియు కాశ్మీరులో
4. పంజాబ్ మరియు హరియాణా మైదాన ప్రాంతములో

119. ఈ క్రింది వానిలో, ఏ రకపు భూమి తడిగా ఉన్నప్పుడు ఉప్పొంగి, పొడిగ ఉన్నప్పుడు పగుళ్ళు ఏర్పడును?
1. ఒండలి భూమి
2. లాటరైట్ భూమి
3. నల్లరేగడి భూమి
4. ఎర్ర భూమి

120. సాధారణముగా అల్యూమినియమ్, ఈ క్రింది వానిలో, ఏ రూపములో లభించును?
1. పైరైట్
2. బాక్సైట్
3. ఇల్మెనైట్
4. ప్యూర్ మెటల్/ శుద్ధ లోహము

121. ఈ క్రింది క్రమములో తరువాత సంఖ్యను పూరింపుము?
3, 7, 16, 35, .........
1. 39 2. 80
3. 70 4. 74

122. ఈ క్రింది క్రమములో తరువాత సంఖ్యను పూరింపుము:
5, 15, 45, 135 ........
1. 9 2. 15
3. 405 4. 675

123. చాక్ మరియు బ్లాక్‌బోర్డ్ సంబంధమువలె, ఈ క్రింది వానిలో దేనికి ఉన్నది?
1. స్టూడెంట్ మరియు బాక్స్
2. ఇంక్ మరియు పేపర్
3. డోర్ మరియు హ్యాండిల్
4. పెయింట్ మరియు బ్రష్

124. ఈ క్రింది వాటిలో, విభిన్నమైన సంఖ్యను గుర్తింపుము:
a. 7 b. 35
c. 27 d. 49
1. b 2. a
3. c 4. d

125. ఈ క్రింది వాటిలో, క్రమము అవిచ్ఛిన్నంగా ఉండుటకు సరియగు సంఖ్యను ఎన్నుకొనుము :
242, 353, 464, 575, ........
1. 676
2. 686
3. 696
4. 787

126. ఒక గోడ నిర్మాణమును 10 మంది 8 రోజులలో పూర్తిచేయుదురు. ఈ పనినే అర్ధరోజులో పూర్తి చేయుటకు ఎందరు కావలెను?
1. 160 మంది
2. 120 మంది
3. 100 మంది
4. 80 మంది

127. ఒక వ్యక్తి 6 కి.మీ. చుట్టుకొలత గల చతురస్రాకారము గుండా నడుపబోతున్నాడు. ఒక వేళ, దీర్ఘ చతురస్రాకారపు వైశాల్యము 2 చ.కి.మీ. అయినచో, దీర్ఘ చతురస్రాకారము యొక్క పొడవు, వెడల్పుల మధ్య గల తేడా ఎంత?
1. 1/2 కి.మీ. 2. 1 కి.మీ
3. 1 1/2 కి.మీ 4. 2 కి.మీ

128. ఒక రూపాయి నాణెము ఒక తెల్లకాగితముపై ఉంచబడినది. అదే పరిమాణము గల ఎన్ని నాణెములతో మధ్య నాణెమును మరియు సమీప నాణెమును తాకునట్లు, దాని చుట్టు ఉండవచ్చును?
1. 3 2. 4
3. 6 4. 7

129. ఒక వ్యక్తి P నుండి Q వరకు గల దూరమును గంటకు 3 కి.మీ. వేగముతో చేరును. Q నుండి P వరకు 6 కి.మీ. వేగముతో చేరును. అయినచో, గంటకు సరాసరి వేగము ఎంత?
1. ఒక గంటకు 3.5 కి.మీ
2. ఒక గంటకు 4 కి.మీ
3. ఒక గంటకు 4.5 కి.మీ
4. ఒక గంటకు 5 కి.మీ

130. ఒకవేళ PASSPORT ను సంకేత రూపములో RCUURQTV గా చూపినచో, BOOKLET కు సంకేత రూపము ఏది?
1. CQQMNFV
2. CPPLMFU
3. DRRNMGW
4. DQQMINGV

131. ఒక నాణెమును ఐదు సార్లు ఎగుర వేయుటలో, కనీసము వరుసగా మూడు సార్లు తల వచ్చుటకు గల సంభావ్యతను కనుగొనుము?
1. 3/10 2. 1/4
3. 1/5 4. 1/8

132. గడియారము 7.30 గంటలను చూపు సమయములో నిమిషములను, గంటలను చూపు ముల్లులకు మధ్య కోణము ఎంత?
1. $35^0$ 2. $45^0$
3. $30^0$ 4. $40^0$

133. బడి కార్యక్రమములో భాగముగ ఏర్పటు చేసిన వేసవి శిబిరమునకు ఒక తరగతిలోని 80 మంది విద్యార్థులలో 20 మంది మాత్రమే వెళ్ళినారు. అయినచో, మొత్తము తరగతిలో శిబిరమునకు వెళ్ళని వారి శాతము ఎంత?
1. 75 2. 60
3. 25 4. 45

134. ఈ క్రింది వానిలో భావావేశ సమూహమునకు చెందని దానిని గుర్తింపుము?

1. మిణుకు మిణుకుమను కండ్లు (twinkling eyes)
2. ముడతలు పడిన ముక్కు (wrinkled nose)
3. తిన్నని నొసలు (straight forehead)
4. చిరునవ్వుతోటి పెదవులు (smiling lips)

135. స్పెషల్ ఎడ్యుకేషన్ కార్యక్రమము, ఈ క్రింది వారిలో, ఏ సమూహముపై లక్ష్యమును ఉంచినది?

1. శ్రద్ధ గల బాలలపై
2. ప్రతిభావంతులైన పురుషులు మరియు మహిళలపై
3. ప్రతి బంధకము గల పురుషులు మరియు మహిళలపై
4. వికలాంగులైన బాలలపై

136. ఒక కార్యాలయములో కచ్చితముగా గుప్తమైనది (Strictly Confidential) అని సంకేతించబడిన ఫైలును చూచుట అను తప్పు చేస్తున్నప్పుడే X అను నతడు పట్టుబడినాడు. ఆ సమయములో అతనికి చాలా వరకు సముచిత చర్య ఏది?

1. నేరమును అంగీకరించుట
2. తర్కబద్ధమైన అన్యత స్థితిని అర్పించుట/ ప్రతిపాదించుట
3. భూమివైపు చూస్తూ నిలబడుట
4. ఇబ్బందిగా బాధపడుట

137. ఒక వ్యక్తి ఒక చోట నైరుతి (సౌత్–వెస్ట్) వైపు నడకను మొదలుపెట్టెను. ఐదు నిమిషముల తరువాత కుడి వైపునకు సమకోణములో తిరిగెను మరు పది నిమిషముల తరువాత సమకోణములో తిరిగెను. చివరగా ఇతడు ఏ వైపు ప్రయాణించు చున్నాడు?

1. సౌత్–ఈస్ట్ (ఆగ్నేయం)
2. సౌత్–వెస్ట్ (నైరుతి)
3. నార్త్–ఈస్ట్ (ఈశాన్యము)
4. నార్త్–వెస్ట్ (వాయువ్యము)

138. Y అను వ్యక్తి ఉత్తరమువైపు 16 కి.మీ. తరువాత తూర్పువైపు 12 కి.మీ. మరియు దక్షిణము వైపు 16 కి.మీ. నడిచెను. బయలుదేరిన స్థలము నుండి Y ఎంత దూరములో ఉన్నాడు?

1. 12 కి.మీ
2. 16 కి.మీ.
3. 28 కి.మీ
4. 44 కి.మీ.

139. Table, wood ను కలిగి యున్నది, Coat దేనిని కలిగియున్నది?

1. Wear　　2. Trouser
3. Shirt　　4. Cloth

140. Body, Limb ను కలిగి యున్నది. Tree దీనిని కలిగి యున్నది.

1. Wood　　2. Branch
3. Seed　　4. Soil

141. ఈ క్రింది అక్షర వరుస క్రమములో ఏది వచ్చును?
BEI, DGK, FIM, HKO, ..........?

1. KMP　　2. JMQ
3. JMN　　4. JMP

142. పది (10) సంవత్సరముల కాలములో A,B 10 సంవత్సరములకు పూర్వమున్న వయస్సునకు రెండింతలుండును. ఒకవేళ, ఇప్పుడు A 9 సంవత్సరములు B కన్నా పెద్ద వాడైనచో B ప్రస్తుతము వయస్సు ఎంత,

1. 19 సంవత్సరాలు
2. 29 సంవత్సరాలు
3. 39 సంవత్సరాలు
4. 49 సంవత్సరాలు

143. ఒక పరిమాణము 9, 16, 25, 36, 49 క్రమములో ఏర్పాటైయున్నది. ఈ క్రమములో తరువాత సంఖ్య ఏది?

1. 57　　2. 64
3. 68　　4. 61


144. ఒక సంకేత రూపములో RECESSION ను ERECSISNO గా వ్రాయబడినది. ఈ సంకేత రూపంలో ECONOMICS ని ఏ విధముగా వ్రాయబడినది?

1. CENOOIMSC
2. CEONOMISC
3. CENOOIMCS
4. NOCEOSCIM


145. ఒకవేళ జనవరి 1, 2007 సోమవారము అయినచో, జనవరి 1, 2008 ఏ రోజు అయి ఉండును?

1. ఆదివారము　　2. సోమవారము
3. బుధవారము　　4. మంగళవారము

146. ఈ క్రింది వానిలో విభిన్నమైన పటమును గుర్తింపుము:

a. 

b. 

c. 

d. 

1. c
2. d
3. a
4. b

147. ఈ క్రింది పటములో సరైన జతను గుర్తించుము :

a. V

b. Λ


c. V

d. Λ

e. V


1. bd
2. ad
3. cd
4. de

148. ఈ క్రింది పటములో ఎన్ని చతురస్రములను గుర్తించవచ్చును?




1. 8
2. 12
3. 14
4. 15


149. ఈ క్రింది పటములో నిలువు మరియు సమతల గీతల మధ్య గల సరియైన సంబంధమును గుర్తించుము :






1. AC = BD
2. BC > AC
3. BC = AC
4. AC > BD

150. స్వస్తికకు సరియైన చిహ్నము

a. 

b. 

c. 

d. 

1. a
2. b
3. c
4. d

# ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ఎగ్జామ్ [redacted]

## PAPER - 2

ప్రశ్నలు : 150
మార్కులు : 150
సమయం : 2 గం.30 ని.

ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర

భారత రాజ్యాంగం - ఒక అవలోకనం

**Exam Held On: 21-09-08**

1. గౌతమీ బాలశ్రీ తన నాసిక్ శాసనాన్ని ఎవరి పాలనా కాలంలో వేయించింది?
   1. గౌతమీపుత్ర శాతకర్ణి  2. వాసిష్ఠీపుత్ర పులోమావి
   3. సుందర శాతకర్ణి  4. శివశ్రీ శాతకర్ణి
2. కవివత్సలుడు అనే బిరుదును ధరించిన రాజు?
   1. గౌతమీపుత్ర శాతకర్ణి  2. హాల శాతవాహనుడు
   3. మాధవ వర్మ - 3  4. రాజరాజ నరేంద్రుడు
3. రుషభదత్తుని నాసిక్ శాసనాన్ని అనుసరించి శాతవాహనుల కాలంలో వడ్డీ రేటు ఎంత ఉండేదని తెలుస్తుంది?
   1. 6%  2. 9%
   3. 12%  4. 18%
4. మ్యాకదోని శాసనంలో పేర్కొనబడిన గుల్మిక అనే పదానికి అర్థం?
   1. గ్రామ పెద్ద  2. బానిస
   3. వాణిజ్య సుంకం  4. భూస్వామ్య ప్రభువు
5. సమయసారము అనే గ్రంథాన్ని రచించిన జైన తాత్వికుడు?
   1. బావరి  2. కాలకసూరి
   3. భద్రబహుడు  4. కుందకుందాచార్యుడు
6. అస్మక రాజైన శాతకర్ణి చేతిలో కళింగ ప్రభువు ఖారవేలుడు పరాజితుడైనట్లు తెలిపే జాతక సాహిత్యం ఏది?
   1. శెరవణిజ జాతక  2. చుళ్ళ-కళింగ జాతక
   3. భీమసేన జాతక  4. రాజావళి-కథ
7. శిష్యుల మస్తిష్కంలో ధార్మిక చింతనను ప్రేరేపించడం గురువుల ధర్మంగా అశోకుడు తెల్పిన శాసనం దొరికింది?
   1. భట్టిప్రోలు  2. రాజుల మందగిరి
   3. ధాన్యకటకము  4. ఎర్రగుడి
8. ఎవరి పరిపాలనా కాలంలో ఇక్ష్వాకు రాజ్యంలో బౌద్ధమతం గొప్ప పోషణను పొందింది?
   1. వీరపురుషదత్తుడు  2. ఎహువల చాంతమూలుడు
   3. సిరిచాంతమూలుడు  4. రుద్రపురుషదత్తుడు
9. బౌద్ధ వాఙ్మయంలో సిద్ధార్థక చైతన్యంగా పేర్కొనబడిన చైత్యం ఒకపుడు ఇక్కడ ఉండినదిగా గుర్తించబడింది?
   1. గుంటుపల్లి  2. గుడివాడ
   3. జగ్గయ్యపేట  4. భట్టిప్రోలు
10. నరేంద్ర మృగేశ్వరాలయాలు అనే పేరుతో 108 శివాలయాలను నిర్మించిన చాళుక్య రాజు?
    1. కుబ్జ విష్ణువర్ధనుడు
    2. విజయాదిత్యుడు - 2
    3. గుణగ విజయాదిత్యుడు
    4. చాళుక్య భీముడు
11. బెజవాడవలె కందుకూరును అభివృద్ధి పరచినట్లు చెప్పబడిన రాజు?
    1. విజయాదిత్యుడు - 1  2. విజయాదిత్యుడు - 2
    3. విజయాదిత్యుడు - 3  4. రాజరాజ నరేంద్రుడు
12. నెల్లూరు జిల్లాలోని భైరవ కొండ దీనికి కేంద్రముగా ఉండినది?
    1. బౌద్ధమతము  2. జైనమతము
    3. శైవమతము  4. వైష్ణవమతము
13. నవబ్రహ్మ ఆలయం ఎక్కడ ఉంది?
    1. సిద్ధపటం  2. పుష్పగిరి
    3. అలంపురం  4. శ్రీశైలం
14. రాజరాజ నరేంద్రుని నుండి నవఖండవాడ అగ్రహారాన్ని పొందిన దెవరు?
    1. నన్నయ  2. పంపన
    3. నారాయణ భట్టు  4. పావులూరి మల్లన
15. శాతవాహన రాజులు తమ వ్యక్తిగత నామాలకు మాతృగోత్రనామాలను ముందుచేర్చి చెప్పుకునే పద్ధతి ఎవరి కాలంలో ప్రారంభమైంది?
    1. గౌతమీపుత్ర శాతకర్ణి  2. సిముఖుడు
    3. వశిష్టీపుత్ర పులోమావి  4. హాల

16. గౌతమీపుత్ర శాతకర్ణి సాధించిన సైనిక విజయాలను తెలిపే శాసనం ఎక్కడ ఉంది?
   1. పితల్‌ఖోరా 2. నాసిక్
   3. నానేఘాట్ 4. జున్నార్
17. హంపిలోని రామచంద్రాలయాన్ని జనసామాన్యంలో ఏమని పిలుస్తారు?
   1. విఠ్ఠలాలయం 2. హజారా రామాలయం
   3. కృష్ణస్వామి ఆలయం 4. అనంతశయన ఆలయం
18. సాయన, మాధవుల నాయకత్వంలో వేదాలకు వ్యాఖ్యానాలను ఎవరి కాలంలో వ్రాశారు?
   1. బుక్కరాయలు - 1 2. దేవరాయలు - 1
   3. హరిహర - 2 4. హరిహర - 1
19. ఇంగ్లిష్ తూర్పు ఇండియా వర్తక సంఘం మచిలీపట్టణంలో ఒక ఫ్యాక్టరీని స్థాపించింది. అయితే ఆ కంపెనీకి అలా చేయటానికి అనుమతినిచ్చినదెవరు?
   1. ఇబ్రహీం కుతుబ్ షా
   2. అబ్దుల్లా కుతుబ్ షా
   3. మహ్మద్ కులీ కుతుబ్ షా
   4. సుల్తాన్ మహ్మద్ కుతుబ్ షా
20. 1857 తిరుగుబాటు సమయంలో రాయలసీమలోని ఒక పట్టణంలో తిరుగుబాటును రేకెత్తించటానికి ప్రయత్నం జరిగింది. ఆ పట్టణం ఏది?
   1. చిత్తూరు 2. కర్నూలు
   3. కదిరి 4. కడప
21. నెల్లూరు జిల్లాలో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర వహించినది ఈ క్రింది వారిలో ఎవరు?
   1. బెజవాడ గోపాల రెడ్డి
   2. పోణకా కనకమ్మ
   3. ఓరుగంటి వెంకటసుబ్బయ్య
   4. వెన్నెలకంటి రాఘవయ్య
22. హైదరాబాద్ రాష్ట్రంలో జిల్లాబందీ పద్ధతిని ప్రవేశపెట్టిన సంవత్సరము?
   1. 1862 2. 1863
   3. 1864 4. 1865
23. స్యాద్వాద తాత్విక సాంప్రదాయాన్ని ప్రబోధించినది ఎవరు?
   1. నాగార్జునుడు 2. సోమదేవ సూరి
   3. కాలక సూరి 4. కుందకుందాచార్యుడు
24. ఈ క్రింది వారిలో ఎవరు శాతవాహన పరిపాలనా స్థాపకుడిగా గుర్తించబడ్డాడు?
   1. శాతకర్ణి - 1 2. సిముఖుడు
   3. కుంతల శాతకర్ణి 4. గౌతమీపుత్ర శాతకర్ణి
25. ఆంగ్లేయులు సెయింట్ జార్జి కోటను ఎక్కడ నిర్మించారు?
   1. మద్రాస్‌పట్నం 2. నాగపట్నం
   3. దుగ్గరాజపట్నం 4. మచిలీపట్నం
26. ఆచార్య ఎన్.జి. రంగా తొలి కిసాన్ పాఠశాలను ఎక్కడ నెలకొల్పాడు?
   1. గుంటూరు 2. బాపట్ల
   3. నిడుబ్రోలు 4. తెనాలి
27. ఎవరి ప్రయోజనాలను లక్ష్యంగా ఉంచుకొని జస్టిస్ పార్టీ నెలకొల్పబడింది?
   1. బ్రాహ్మణేతరులు 2. వెనుకబడిన కులాలు
   3. కర్షకులు 4. వ్యవసాయ కూలీలు
28. శాతవాహనుల కాలంనాటి సామాజిక, ఆర్థిక, మతపరిస్థితుల నేపథ్యంలో ఈ క్రింది వానిలో సరైనది కాని దానిని గుర్తించుము?
   1. శాతవాహన రాజులు హిందూ మతాన్ని అనుసరించినా, వారి రాణులలో కొందరు మాత్రం బౌద్ధమతాన్ని పోషించారు.
   2. చతుర్వర్ణ వ్యవస్థ అమలులో ఉంది
   3. స్త్రీలు తక్కువగా చూడబడ్డారు
   4. నాడు నౌకావాణిజ్యం అభివృద్ధి దశలో ఉంది
29. కందుకూరి వీరేశలింగం గారు తొలి వితంతు పునర్వివాహాన్ని ఏ రోజున జరిపించారు?
   1. నవంబరు 10, 1881
   2. డిశంబరు 11, 1881
   3. డిశంబరు 12, 1881
   4. డిశంబరు 13, 1881
30. ఈ క్రింది వానిని జతపరచుము :

| | |
|---|---|
| 1. విశ్వనాథ సత్యనారాయణ | a. వీర తెలంగాణా |
| 2. సురవరం ప్రతాపరెడ్డి | b. నేను-నాదేశం |
| 3. దర్శి చెంచయ్య | c. వేయి పడగలు |
| 4. రావి నారాయణ రెడ్డి | d. ఆంధ్రుల సాంఘిక చరిత్ర |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| 1. | d | a | b | c |
| 2. | c | d | b | a |
| 3. | b | c | d | a |
| 4. | a | b | c | d |

31. శాతవాహనులు ఆంధ్రులు కారనీ, ఆంధ్రులకు భృత్యులనీ వాదించిన పండితుని గుర్తించుము?
   1. ఆర్.జి. భండార్కర్ 2. వి.ఎస్. సుక్తంకర్
   3. రాప్సన్ 4. డా. గోపాలాచారి
32. పద్మనాభయుద్ధం జరిగిన సంవత్సరం ఏది?
   1. 1792 2. 1793
   3. 1794 4. 1795
33. మద్రాసు ప్రెసిడెన్సీలో రైత్వారీ విధానాన్ని మొదట ఎక్కడ ప్రవేశపెట్టారు?
   1. రాయలసీమ 2. బారామహల్‌లు
   3. ఉత్తర సర్కారులు 4. నెల్లూరు జిల్లా
34. ఈ క్రింది వారిలో ఎవరు వేమన పద్యాలను సేకరించారు?
   1. థోమస్ మన్రో 2. కర్నల్ మేకంజీ
   3. సి.పి. బ్రౌన్ 4. ఆర్థర్ కొటన్
35. ఈ క్రింది రాజులలో ఎవరు రాజమండ్రిని నిర్మించారు?
   1. రాజరాజ నరేంద్రుడు 2. అమ్మరాజు
   3. చాళుక్య భీముడు 4. గుణగ విజయాదిత్యుడు
36. ఆంధ్ర ప్రాంతాన్ని పాలించిన ఈ క్రింది రాజవంశాలను వారి పాలనాకాలపు ప్రారంభ సంవత్సరమును ఆధారముగా ఉంచుకొని కాలానుక్రమణికలో అమర్చుము?
   a. ఇక్ష్వాకులు b. విష్ణుకుండినులు
   c. శాలంకాయనులు d. బృహత్ పతలాయనులు
   1. a, b, c, d 2. b, c, a, d
   3. c, b, a, d 4. a, d, c, b
37. గాథాసప్తశతిని రచించినది?
   1. శర్వ వర్మ 2. గునాఢ్యుడు
   3. హాలుడు 4. కుంతల శాతకర్ణి
38. వందేమాతర ఉద్యమ కాలంలో బిపిన్‌చంద్ర పాల్ ఆంధ్రలోని జిల్లాలను సందర్శించాడు. ఆయన మచిలీపట్నంలో బస చేసినపుడు ఎవరి అతిథిగా ఉన్నాడు?
   1. రామదాసు నాయుడు
   2. ముట్నూరి కృష్ణారావు
   3. కోపల్లె హనుమంతరావు
   4. పట్టాభి సీతారామయ్య
39. హైదరాబాద్‌లో నిజాం కళాశాలను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
   1. 1884 2. 1885
   3. 1886 4. 1887
40. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు హైకోర్టును ఎక్కడ నెలకొల్పారు?
   1. కర్నూలు 2. విజయవాడ
   3. గుంటూరు 4. అనంతపురం
41. శాతవాహనుల పాలనాకాలంలో నిగమసభలు ఏ పరిపాలనను నిర్వహించేవి?
   1. గ్రామములు 2. నగరములు
   3. ప్రాదేశికలు 4. మత విషయాలు
42. హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన చాందా రైల్వే స్కీమ్ ఆందోళన దేనిని సూచిస్తుంది?
   1. రాష్ట్రంలో ప్రజాచైతన్య ఆరంభం
   2. ప్రభుత్వ ఉదార విధానం
   3. ముస్లిం ప్రభు వర్గాల వైఖరి
   4. ఇవేవీ కావు
43. శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయాన్ని నెలకొల్పినవాడు?
   1. కొమర్రాజు లక్ష్మణరావు
   2. మాడపాటి హనుమంతరావు
   3. ఆదిరాజు వీరభద్ర రావు
   4. బూర్గుల రామకృష్ణా రావు
44. ఆంధ్ర రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి ఎవరు?
   1. టంగుటూరి ప్రకాశం 2. తెన్నేటి విశ్వనాథం
   3. నీలం సంజీవరెడ్డి 4. బెజవాడ గోపాల రెడ్డి
45. వేంగినేలిన తూర్పు చాళుక్యుల అధికార భాష ఏది?
   1. సంస్కృతం 2. తెలుగు
   3. కన్నడం 4. ప్రాకృతం
46. ఈ క్రింది వానిలో ఇక్ష్వాకుల రాజధాని ఏది?
   1. విజయపురి 2. అమరావతి
   3. వేంగి 4. వేములవాడ

47. సతీహిత బోధిని అనే పత్రికను స్థాపించినది?

1. కందుకూరి వీరేశలింగం
2. పిఠాపురం రాజు
3. చల్లపల్లి బాపయ్య
4. గురజాడ అప్పారావు

48. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వము దోహదపడిన పెద్దమనుషుల ఒప్పందం అను ఒక ఒప్పందముపైన సంతకం చేయబడింది. దానిపై ఎందరు నాయకులు సంతకం చేశారు?

1. ఆరుగురు 2. ఎనిమిది మంది
3. పదిమంది 4. పన్నెండుమంది

49. ఏ సంవత్సరంలో శ్రీబాగ్ ఒడంబడికపై సంతకము చేయబడింది?

1. 1935 2. 1937
3. 1939 4. 1941

50. ఏ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నెలకొల్పబడింది?

1. 1916 2. 1917
3. 1918 4. 1919

51. ఈ క్రింది జాబితాలో జతకాని వ్యక్తిని గుర్తించుము?

1. రావి నారాయణ రెడ్డి 2. బద్దం ఎల్లారెడ్డి
3. వి.ఆళ్వార్ స్వామి 4. రామానంద తీర్థ

52. ఆంధ్ర ప్రదేశ్‌లో 1956 వ సం. నుండి అవిచ్ఛిన్నముగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు ఒక కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావంతో అడ్డు కట్టపడింది. అది ఏ సంవత్సరంలో జరిగింది?

1. 1982 2. 1983
3. 1984 4. 1986

53. 1934 లో ఏర్పడిన రాయలసీమ మహాసభ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?

1. కడప 2. అనంతపూర్
3. మద్రాసు 4. కర్నూలు

54. హైదరాబాద్ రాష్ట్రంలో ఇత్తెహద్-ఉల్-ముస్లిమీన్ ఆవిర్భవించిన సంవత్సరం?

1. 1927 2. 1930
3. 1938 4. 1940

55. సోషలిస్టు పార్టీ యొక్క ఆంధ్ర విభాగానికి ప్రథమ కార్యదర్శి ఎవరు?

1. ఎన్.జి. రంగా
2. కె. లింగరాజు
3. ఎమ్. అన్నపూర్ణయ్య
4. అల్లూరి సత్యనారాయణ రాజు

56. అమరావతి స్థూపం ఎవరి పాలనాకాలంలో నిర్మితమైంది?

1. వేంగీ చాళుక్యులు 2. ఇక్ష్వాకులు
3. శాతవాహనులు 4. శాలంకాయనులు

57. ఇండియన్ యూనియన్ ప్రభుత్వంతో హైదరాబాద్ ప్రభుత్వం యథాతథా ఒప్పందాన్ని కుదుర్చుకొన్న రోజు?

1. 27-11-1947 2. 28-11-1947
3. 29-11-1947 4. 30-11-1947

58. ఆంధ్రలో జరిగిన శాసనోల్లంఘనోద్యమంలో డిక్టేటర్‌గా నియమితుడైన నాయకుడు?

1. కొండా వెంకటప్పయ్య
2. టంగుటూరి ప్రకాశం
3. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
4. ఎన్.జి.రంగా

59. హిస్టరీ ఆఫ్ తెలంగాణా ఆర్మ్‌డ్ స్ట్రగుల్ (తెలంగాణా సాయుధ పోరాట చరిత్ర)ను రచించిన దెవరు?

1. బి.రామకృష్ణా రావు
2. దేవులపల్లి రామానుజ రావు
3. రావి నారాయణ రెడ్డి
4. రామానంద తీర్థ

60. అతిప్రాచీన శివాలయంగా పరిగణించబడుతున్న పరశురామేశ్వరాలయం ఎక్కడ ఉంది?

1. తొండవాడ 2. గుడిమల్లం
3. రేణిగుంట 4. జోగుల మల్లవరం

61. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు సాధనకై పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్షను ఆరంభించిన రోజు?

1. అక్టోబరు 17, 1952
2. అక్టోబరు 18, 1952
3. అక్టోబరు 19, 1952
4. అక్టోబరు 20, 1952

62. ఏ ఉద్యమ కాలంలో తన ధైర్య సాహసాలను ప్రదర్శించటం ద్వారా ఆంధ్రకేసరి అనే బిరుదును టంగుటూరి ప్రకాశం పొందాడు?

1. వందేమాతర ఉద్యమం
2. సహాయనిరాకరణోద్యమం
3. సైమన్ కమిషన్ బహిష్కరణ
4. క్విట్ ఇండియా ఉద్యమం

63. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌కి తొలి అధ్యక్షుడెవరో ఈ క్రింది వారిలో గుర్తించుము?
1. స్వామి రామానంద తీర్థ
2. గోవింద రావ్ నానల్
3. మాడపాటి హనుమంతరావు
4. కె.వి. రంగా రెడ్డి

64. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమం ఏ సంవత్సరంలో జరిగింది?
1. 1905 2. 1921
3. 1935 4. 1938

65. 1932లో ఆరవముదు అయ్యంగార్ అధ్యక్షతన హైదరాబాద్ నిజాంచే ఒక కమిటీ నియమింపబడినది. ఆ కమిటీ ముఖ్యంగా ఏ రంగంలో సంస్కరణల సూచనలు చేయటానికి ఏర్పడింది?
1. సాంఘిక సంస్కరణలు
2. రాజకీయ సంస్కరణలు
3. విద్యారంగ సంస్కరణలు
4. మత సామరస్యం

66. హైదరాబాద్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఏ సంవత్సరంలో బహిష్కరింపబడింది?
1. 1943 2. 1944
3. 1945 4. 1946

67. తెలుగులో తొలుత అచ్చయిన గ్రంథం?
1. బైబిల్ 2. రాజశేఖర చరిత్ర
3. కళాపూర్ణోదయం 4. సత్య హరిశ్చంద్ర

68. తూర్పు ఇండియా వర్తక సంఘంలో సైన్య సహకార ఒప్పందానికి అంగీకరిస్తూ మొట్టమొదటగా సంతకం చేసిన స్వదేశీ సంస్థానం?
1. తంజావూరు 2. ఔధ్
3. హైదరాబాద్ 4. మైసూరు

69. భారత జాతీయ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించిన తొలి ఆంధ్రుడు పి. ఆనందాచార్యులు. ఏ సంవత్సరంలో కాంగ్రెస్ అధ్యక్షుడైనాడు?
1. 1889 2. 1890
3. 1891 4. 1892

70. అట్ ది ఫీట్ ఆఫ్ ది మాస్టర్ (At the Feet of the Master) అనే గ్రంథాన్ని రచించినదెవరు?
1. జిడ్డు కృష్ణమూర్తి 2. సర్వేపల్లి రాధాకృష్ణన్
3. అనిబిసెంట్ 4. సి.ఆర్.రెడ్డి

71. దామోదరం సంజీవయ్యను గురించిన ఈ క్రింది ప్రస్తావనల్లో సరికాని దేది?
1. ఆయన ఎన్నికల్లో ఏనాడూ ఓడింపబడలేదు
2. ఆయన ఆంధ్ర ప్రదేశ్‌కి రెండో ముఖ్యమంత్రి
3. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు

72. మచిలీపట్నంలో జాతీయ కళాశాలను స్థాపించిన సంవత్సరం?
1. 1905 2. 1906
3. 1907 4. 1908

73. తెలుగులో తొలి నవల ఏదో ఈ క్రిందివానిలో గుర్తించుము?
1. మాలపల్లి 2. రాజశేఖర చరిత్రము
3. రామచంద్ర విజయం 4. హేమలత

74. మహా ప్రస్థానంను రచించినది?
1. ఆరుద్ర 2. శ్రీరంగం శ్రీనివాసరావు
3. గోపీచంద్ 4. దేవులపల్లి కృష్ణశాస్త్రి

75. ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలుత ఏర్పడినపుడు దాని కార్యస్థానం ఎక్కడ ఉండేది?
1. విశాఖపట్టణం 2. విజయవాడ (బెజవాడ)
3. గుంటూరు 4. మద్రాస్

76. పీఠిక భారత రాజ్యాంగములో భాగమని ఏ తీర్పు గుర్తించింది?
1. కేశవానంద భారతి 2. గోలక్‌నాథ్
3. ఎస్.ఆర్. బొమ్మై 4. మినర్వా మిల్లు

77. పీఠికలోని స్వేచ్ఛ సమానత్వము మరియు సౌభాతృత్వము అనే భావాలను ...... విప్లవము నుండి గ్రహించారు?
1. రష్యా 2. ఫ్రెంచి
3. అమెరికా 4. జర్మనీ

78. సమాజవాదము మరియు లౌకికవాదము అనే రెండు పదాలను భారత రాజ్యాంగానికి ....... సవరణ వలన చేర్చారు?

1. 44 2. 40

3. 38 4. 42

79. అంటరాని తనము రద్దు చేయబడినది అని భారత రాజ్యాంగములో ఏ అధికరణ తెలుపుతుంది?

1. 18వ అధికరణం 2. 14వ అధికరణం

3. 17వ అధికరణం 4. 3వ అధికరణం

80. ఈ క్రింది వాటిలో ఒకదానిని గ్రాన్‌విల్లే ఆస్టిన్ రచించారు:

1. ఇంట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ లా ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్

2. ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ – కార్నర్‌స్టోన్ ఆఫ్ ఎ నేషన్

3. సమ్ కేరక్టర్‌స్టిక్స్ ఆఫ్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్

4. మాడర్న్ కాన్‌స్టిట్యూషన్స్

81. భారత రాజ్యాంగంలోని ఏ భాగములో ప్రాథమిక హక్కులను చొప్పించారు?

1. III 2. II

3. IV 4. I

82. భారత భూభాగంలో ఏ వ్యక్తికి చట్ట సమానత్వముగాని రాజ్యము నిరాకరించకూడదు అని భారత రాజ్యాంగములో ఏ నిబంధన తెలుపుతుంది?

1. 21 2. 18

3. 14 4. 22

83. ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా 86వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా ఏ సంవత్సరంలో తీసుకొచ్చారు?

1. 2000 2. 1998

3. 2004 4. 2002

84. కో వారెంటో అంటే ఏమిటి?

1. బంధీ ప్రత్యక్ష 2. అధికార పృచ్ఛ

3. పమాదేశ 4. ఉత్ప్రేషణ

85. పార్లమెంటు అంతర్గత భద్రత సంకరణ చట్టము (MISA) తీసికొచ్చినప్పుడు గల భారత ప్రధానమంత్రి ఎవరు?

1. ఇందిరా గాంధీ 2. రాజీవ్ గాంధీ

3. వి.పి. సింగ్ 4. పి.వి. నరసింహారావు

86. ఆస్తి హక్కు ను .... భారత రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించబడినది?

1. 42 2. 40

3. 43 4. 44

87. ఇంట్రడక్షన్ టు ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా అనే గ్రంథ రచయిత ఎవరు?

1. ఎమ్.వి. పైలీ 2. హెచ్.జె. లాస్కీ

3. డి.డి. బసు 4. బి.బి. తాయల్

88. ఆదేశ సూత్రాలు సామాజిక విప్లవ ఉద్దేశాలు పనిసాగుటకు సహాయపడేదానిమీద దృష్టి సారిస్తాయి అని ఎవరు తలచారు?

1. అంబేద్కర్ 2. పణిక్కర్

3. ఆస్టిన్ 4. బి.ఎన్.రావ్

89. 1990-91 సంవత్సరానికి ..... సంవత్సరంగా ప్రకటించారు?

1. సామాజిక న్యాయ 2. మానవ హక్కుల

3. విద్యా 4. ఆడపిల్ల

90. పర్యావరణ రక్షణ మరియు అభివృద్ధి మరియు అటవీ మరియు వన్యమృగ రక్షణ లను ప్రాథమిక విధులలో చేర్చిన సంవత్సరము?

1. 1978 2. 1976

3. 1983 4. 2004

91. ఏ సంఘము ప్రాథమిక విద్యలకై ప్రత్యేక అధ్యాయము రాజ్యాంగములో ఉండాలని సలహా ఒసగింది?

1. సర్కారియా 2. రాజమన్నార్

3. ఎ.ఆర్.సి. 4. స్వరణ్ సింగ్

92. పింగళి వెంకయ్య త్రివర్ణ పతాక నమూనాను తయారు చేశారు అతని స్వస్థలము?

1. వడోదర 2. శ్రీకాకుళం

3. మచిలీపట్నం 4. తిరుపతి

93. సాధారణ ప్రజలు దేశపతాకాన్ని ఎగురవేయరాదనే నిబంధనను తొలగించాలని ఢిల్లీ హైకోర్టులో ప్రజాభీష్ట వ్యాజ్యము వేసిన వ్యక్తి ఎవరు?

1. నవీన్ మిట్టల్ 2. నవీన్ జిందాల్

3. నవీన్ సింగ్ 4. నవీన్ మిశ్రా

94. రష్యా విప్లవము (1917) భారత రాజ్యాంగములోని పీఠికకు ......... భావాలను ఒసంగింది?

1. సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయము

2. స్వేచ్ఛ, సమానత్వము మరియు సౌభాతృత్వము

3. భావవ్యక్తీకరణ మరియు ప్రకటన స్వేచ్ఛ

4. హోదా మరియు అవకాశ సమానత్వము

95. రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులను ప్రస్తుతము ..... గ్రూపులుగా విభజించవచ్చును?

1. 7 2. 8

3. 6 4. 5

96. ఉగ్రవాద మరియు అంతరాయ చర్యల (నివారణ) చట్టము (సాధారణముగా టాడా అని పిలువబడే)ను తీసికొచ్చిన సంవత్సరము?

1. 1971 2. 1974

3. 1980 4. 1985

97. లౌకికవాదము రాజ్యాంగములో ఒక మూల లక్షణము దీనిని తొమ్మిది మంది న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఈ కేసులో నిర్ణయించింది?

1. ఎస్.ఆర్. బొమ్మైకు విరుద్ధముగా భారత యూనియన్

2. కూపర్‌కు విరుద్ధముగా భారత యూనియన్

3. రోలీకు విరుద్ధముగా భారత యూనియన్

4. ప్రదీప్ జైన్‌కు విరుద్ధముగా భారత యూనియన్

98. విద్య భారత రాజ్యాంగములో ...... జాబితాలో కలదు?

1. కేంద్ర 2. ఉమ్మడి

3. రాష్ట్ర 4. స్థానిక

99. ఈ క్రింది వారిలో ఒకరు భారత రాష్ట్రపతి నియమించే ఆర్థిక సంఘానికి అధ్యక్షులుగా పని చేయలేదు:

1. ఏ.కె. చందా 2. రాజమన్నార్

3. షెలాట్ 4. అశోక్ మెహతా

100. ఈ క్రింది వాటిలో ఒకటి రాష్ట్రము కాదు:

1. మిజోరాం 2. అరుణాచల్ ప్రదేశ్

3. పాండిచ్చేరి 4. గోవా

101. ఆర్థిక మరియు సామాజిక ప్రణాళికను రాజ్యాంగములోని .... జాబితాలో చేర్చారు?

1. ఉమ్మడి 2. కేంద్ర

3. రాష్ట్ర 4. స్థానిక

102. ఈ క్రింది వాటిలో ఏది రాజ్యాంగ సంస్థ కాదు:

1. అంతరరాష్ట్ర మండలి

2. అంతరరాష్ట్ర వాణిజ్య సంఘం

3. ప్రణాళిక సంఘం

4. ఆర్థిక సంఘం

103. భారత విదేశీ సర్వీసు ఒక

1. అఖిల భారత సర్వీసు 2. కేంద్ర సర్వీసు

3. రాష్ట్ర సర్వీసు 4. స్థానిక సర్వీసు

104. జాతీయాభివృద్ధి మండలిని స్థాపించిన సంవత్సరము?

1. 1950 2. 1947

3. 1956 4. 1952

105. జోనల్ల మండలులను దీని ద్వారా స్థాపించారు?

1. రాష్ట్రాల పునర్విభజన చట్టము, 1956

2. అంతరరాష్ట్ర నీటి తగాదాల చట్టము, 1956

3. పాలనా ట్రిబ్యునల్ల చట్టము, 1985

4. భారత స్వాతంత్ర చట్టము, 1947

106. క్రింది వాటిలోని ఒక దానిలో సమాఖ్య రాజ్య ప్రభుత్వము గలదు?

1. బ్రిటన్ 2. అర్జెంటీనా

3. ఇటలీ 4. ఫ్రాన్స్

107. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో రాష్ట్రపతి పాలన విధించిన సంవత్సరము?

1. 1963 2. 1983

3. 1973 4. 1985

108. భారత రాజ్యాంగాన్ని అర్ధసమాఖ్యముగా వర్ణించినది ఎవరు?

1. కె.సి.వేర్ 2. ఆస్టిన్

3. ఆపిల్‌బీ 4. మారిస్ జోన్స్

109. కేంద్ర ఆదాయపు వనరులలో 29 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించిన ఆర్థిక సంఘం ఏది?

1. IX 2. VIII

3. VI 4. X

110. రాజ్యాంగము అవలంబించిన రాజకీయ వ్యవస్థ కాలానుగుణంగా మరియు పరిస్థితులకు అనుగుణంగా ఏకకేంద్ర లక్షణాలను మరియు సమాఖ్య లక్షణాలు రెండూను కలిగివుంటుంది అని ఎవరన్నారు?

1. నెహ్రూ 2. అంబేద్కర్

3. ఆపిల్‌బీ 4. పటేల్

111. బల్వంత రాయ్ మెహతా కమిటీ నివేదిక సమర్పించిన సంవత్సరము?

1. 1952 2. 1953

3. 1957 4. 1959

112.స్థానిక సంస్థల పితామహుడని ఎవరిని పిలుస్తారు?

1. లార్డ్ రిప్పన్ 2. లార్డ్ కానింగ్

3. లార్డ్ మింటో 4. లార్ట్ మౌంట్ బ్యాటన్

113.పంచాయతీ రాజ్‌పై అశోక్ మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధానమంత్రి ఎవరు?

1. ఇందిరాగాంధీ 2. మొరార్జీ దేశాయ్

3. చరణ్ సింగ్ 4. వి.పి. సింగ్

114.ప్రజాస్వామము మరియు అభివృద్ధిపై పంచయతీ రాజ్ సంస్థల పునర్జీవానికై 1986లో రాజీవ్ గాంధీ ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించినది. ఆ సంఘ అధ్యక్షులు ఎవరు?

1. సర్కారియా 2. రాజమన్నార్

3. జి.వి.కె. రావు 4. ఎల్.ఎమ్. సంఘ్వీ

115.ఈ క్రింది వాటిలో ఒకటి 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్టములోని లక్షణము కాదు:

1. గ్రామ సభ

2. రెండు అంచెల వ్యవస్థ

3. రాష్ట్ర ఎన్నికల సంఘం

4. స్త్రీలకు సీట్లను రిజర్వు చేయడం

116.భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో ....... విద్యుక్త అంశాలు గలవు?

1. 29 2. 18

3. 26 4. 28

117.భారత దేశములో మొదటి మున్సిపల్ కార్పొరేషన్ స్థాపించిన ప్రదేశము?

1. కలకత్తా 2. ఢిల్లీ

3. మద్రాసు 4. జైపూర్

118.భారత రాజ్యాంగములోని 12వ షెడ్యూల్‌లో గల ....... విద్యుత్ అంశాలు?

1. 20 2. 19

3. 16 4. 18

119.73వ రాజ్యాంగ సవరణ చట్టము ఈ క్రింది వాటిలో ఒక రాష్ట్రానికి మాత్రము అమలులోకి వచ్చింది?

1. నాగాలాండ్ 2. ఒరిస్సా

3. మేఘాలయ 4. మిజోరమ్

120.సామాజిక అభివృద్ధి పథకము మొదలిడిన సంవత్సరము?

1. 1959 2. 1950

3. 1957 4. 1952

121.ఆహారధాన్యాల కమిటి అధికోత్పత్తి విచారణ సంఘ అధ్యక్షులు ఎవరు?

1. బల్వంత రాయ్ మెహతా

2. అశోక్ మెహతా

3. వి.టి. కృష్ణమాచారి

4. జి.వి.కె. రావ్

122.అశోక మెహతా కమిటీ పంచాయతీ రాజ్ వ్యవస్థకు ...... అంచెల విధానాన్ని సిఫారసు చేసింది?

1. 3 2. 4

3. 1 4. 2

123.గ్రామ పంచాయతీలను స్థాపించుటకు రాజ్యాంగము చర్యలు తీసికోవాలని భారత రాజ్యాంగములో ఏ అధికరణ తెలుపుతుంది?

1. 73 2. 40

3. 74 4. 64

124.1964లో భారత దేశములో నెలకొల్పబడిన మొదటి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?

1. ఢిల్లీ 2. బాంబె

3. మద్రాసు 4. హైదరాబాద్

125.పురపాలక సంఘాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కలుగజేస్తూ (రాజ్యాంగములోని IXఏ భాగములో చేరుస్తూ) ఏ రాజ్యాంగ సవరణ చట్టము ద్వారా చేయబడినది?

1. 73వ 2. 40వ

3. 74వ 4. 86వ

126.జాతీయ షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్ల తెగల మొదటి అధ్యక్షులు ఎవరు?

1. హనుమంతప్ప 2. దిలీష్ సింగ్ భూరియా

3. బిజయ్ శంకర్ శాస్త్రి 4. రామ్‌ధన్

127.భారత రాష్ట్రపతి షెడ్యూల్ల కులాల మరియు షెడ్యూళ్ళ తెగలకై ఒక జాతీయ కమీషన్‌ను నియమించాలని భారత రాజ్యాంగములో ఏ అధికరణ తెలుపుతుంది?

1. 350 2. 338

3. 366 4. 356

128.1980లో నివేదిక సమర్పించిన రెండవ వెనుకబడిన తరగతుల సంఘానికి అధ్యక్షులుగా పని చేసిన వారెవరు?

1. బి.పి. మండల్ 2. కాకా కలేల్కర్

3. ఇంద్ర సహానీ 4. పొన్ను స్వామి

129.భారత ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేరును ..... గా మార్చారు?

1. సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ

2. సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ

3. సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ

4. షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల మంత్రిత్వ శాఖ

130.భారత రాజ్యాంగములోని 340వ అధికరణ దీనిని తెలుపుతుంది?

1. షెడ్యూల్డ్ కులాల సంక్షేమము

2. షెడ్యూల్డ్ తెగల సంక్షేమము

3. అల్ప వర్గాల సంక్షేమము

4. ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమము

131.బలహీన వర్గాల విద్య మరియు ఆర్థిక స్థితుల మెరుగుదలకై ప్రభుత్వము ప్రత్యేక చర్యలు చేపట్టాలని భారత రాజ్యాంగములోని ఏ అధికరణ తెలుపుతుంది?

1. 40 2. 46

3. 75 4. 14

132.వెనుకబడిన తరగతుల కొరకు మండల్ కమీషన్‌ను నియమించిన ప్రభుత్వం ఏది?

1. జనతా 2. జనతాదళ్

3. కాంగ్రెసు 4. ఎన్‌డిఎ

133.విద్యాసంస్థలలో ఇతర వెనుకబడిన తరగతులకు 27 శాతము రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుడాన్ని తాత్కాలికముగా నిలిపివేస్తూ 2007లో సుప్రీంకోర్టు స్టే విధించింది. తీర్పును వీరి ప్రజాభీష్ట వాజ్యముపై ఇవ్వబడినది?

1. రవిచంద్రన్

2. ఇంద్ర సహాని

3. అశోక కుమార్ ఠాకూర్

4. కేశవానంద

134.ఈ క్రింది వారిలో ఒకరు మహిళా జాతీయ కమీషన్ అధ్యక్షురాలిగా పనిచేయలేదు:

1. జయంతి పట్నాయక్ 2. రమాదేవి

3. మోహిని గిరి 4. పూర్ణిమా అద్వాని

135.లలితా ఒరన్ పై దురాచారము జరిగినట్లు ఆపాదించ బడిన ప్రదేశము

1. టోక్యో 2. చికాగో

3. ఢిల్లీ 4. పారీస్

136.భారత దేశములో నివసిస్తున్న ముస్లింల సామాజిక, ఆర్థిక మరియు విద్యారంగ స్థితిగతులపై నివేదికను తయారు చేయడానికి 2005లో ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమింపబడినది. ఆ సంఘం 2006లో నివేదిక సమర్పించినది. దాని అధ్యక్షులు ఎవరు?

1. అక్తర్ మజీద్ 2. రాజేంద్ర సచార్

3. ఎమ్.ఎ. బాసిత్ 4. సయ్యద్ హమీద్

137.లోకసభలో మరియు రాష్ట్ర శాసన సభలలో షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్‌ను ఇంకా 10 సం.లకు అనగా 2010 వరకు పొడుగిస్తూ తీసుకొన్న భారతీయ రాజ్యాంగ సవరణ ఏది?

1. 73 2. 74

3. 79 4. 77

138.ప్రొరొగేషన్ ప్రభావము?

1. బిల్లులు యధాతథముగా ఉంటాయి

2. తీర్మానాలు యధాతథముగా ఉంటాయి

3. నోటీసులు యధాతథముగా ఉంటాయి

4. మోషన్స్ యధాతథముగా ఉంటాయి

139.పార్లమెంటులోని రెండు సభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1. రాష్ట్రపతి 2. ఉప రాష్ట్రపతి

3. ప్రధానమంత్రి 4. లోక సభ స్పీకర్

140.రాజ్యసభ సభ్యుడుగా కావడానికి కావలసిన కనీస వయసు ....... సంవత్సరాలు?

1. 25 2. 30

3. 21 4. 35

141.భారత రాజ్యాంగములోని 112 వ అధికరణ దీనిని తెలుపుతుంది?

1. రాజ్యసభ కూర్పు

2. పార్లమెంటులోని రెండు సభల సంయుక్త సమావేశం

3. వార్షిక ఆర్థిక నివేదిక

4. భారత అగంతకపు నిధి

142. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన పిదప మొట్టమొదటి లోకసభ డిప్యూటి స్పీకరు ఎవరు?

1. అనంతశయనం అయ్యంగార్
2. జి.వి. మావలంకర్
3. సచ్చిదానంద సిన్హా
4. నీలం సంజీవరెడ్డి

143. ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలిని రద్దు చేసిన సంవత్సరము?

1. 1986 2. 1983
3. 1985 4. 1987

144. భారత పార్లమెంటులోని ప్రభుత్వ రంగ సంస్థల సంఘాన్ని నియమించాలని సలహా ఒసగించినది ఎవర?

1. పాలనా సంస్కరణల సంఘం
2. క్రిష్ణ మేనన్ కమిటీ
3. త్యాగి కమిటీ
4. రాజమన్నార్ కమీషన్

145. రాష్ట్ర శాసనమండలి ఒక ఆర్థిక బిల్లును ....... దినాలు నిలబెట్ట వచ్చును లేక విలంబము కానీయవచ్చును?

1. 21 2. 30
3. 10 4. 14

146. న్యూ ఢిల్లీలోని పార్లమెంటు భవనానికి రూపకల్పన చేసినది ఎవరు?

1. ఎర్నెస్ట్ జార్జి 2. హెర్‌బర్ట్ బేకర్
3. హెరాల్డ్ పీటో 4. ఎడ్వర్డ్ గ్రిగ్

147. భారతదేశపు స్వాతంత్ర్యము తర్వాత మొదటి లోకసభను నియమించినది ఏ సంవత్సరములో?

1. 1948 2. 1951
3. 1954 4. 1952

148. 14వ లోకసభలో నాయకుడు ఎవరు?

1. ప్రణబ్ ముఖర్జీ 2. సోనియా గాంధీ
3. ఎల్.కె. అద్వాని 4. అర్జున్ సింగ్

149. ఎన్.టి. రామారావును పదవీచ్యుతుడు చేసినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఎవరు?

1. కుముద్‌బెన్ జోషి 2. శరద్ ముఖర్జీ
3. రామ్‌లాల్ 4. శంకర్ దయాల్ శర్మ

150. భారత పార్లమెంటును తీవ్రవాదులు ముట్టడించిన సంవత్సరం?

1. 2000 2. 1999
3. 2003 4. 2001

# ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ఎగ్జామ్-2008 [redacted]

## PAPER - 3

**భారత దేశ ఆర్థిక వ్యవస్థ**

**ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ**

ప్రశ్నలు : 150
మార్కులు : 150
సమయం : 2 గం.30 ని.

**Exam Held On: 21-09-08**

1. భారత దేశము యొక్క రెండవ పంచవర్ష ప్రణాళిక రూప కల్పన చేసినది ఎవరు?
   1. బ్రహ్మానంద　2. మహలానోబిస్
   3. హరాడ్-డోమర్　4. చక్రవర్తి

2. ఏ పంచవర్ష ప్రణాళికలో ఆశించిన వృద్ధి రేటుకు మించిన వాస్తవ వృద్ధి రేటు ఉండినది?
   1. మొదటి ప్లాను　2. రెండవ ప్లాను
   3. ఐదవ ప్లాను　4. ఏడవ ప్లాను

3. ఈ క్రింది వానిలో పరిశ్రమలకు దీర్ఘకాలిక విత్తాన్ని అందించే సంస్థ ఏది?
   1. ఐ.డి.బి.ఐ.　2. ఎస్.బి.ఐ.
   3. ఎల్.ఐ.సి　4. ఆర్.బి.ఐ.

4. భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనా కాలములో ఈ క్రింది వానిలో ఏది ఔద్యోగిక పెట్టుబడి మరియు వలస వాణిజ్యమునకు గురి కాబడలేదు?
   1. సుంకాలు లేని తయారీవస్తువుల భారతములో దిగుమతులపై
   2. భారత దిగుమతులపై బ్రిటిష్‌వారు విధించిన ఎక్కువ కస్టమ్ సుంకాలు
   3. రైల్వే నిర్మాణమునకు బ్రిటిష్‌వారు చేసిన ఆర్థిక సహాయము
   4. జనుపనార పరిశ్రమలో బ్రిటిష్‌వారు పెట్టిన ఎక్కువ పెట్టుబడులు

5. భారత దేశములో స్వాతంత్ర్యము రాకముందు మొదటి సారిగా జాతీయాదాయాన్ని లెక్కించినదెవరు?
   1. ఎమ్.ఎన్.రాయ్　2. వి.కె.ఆర్.వి.రావ్
   3. కె.ఎన్.రాజ్　4. దాదాభాయ్ నౌరోజి

6. ఈ క్రింది వానిలో భారత దేశముపై బ్రిటిష్ పరిపాలనా ప్రభావం గురించి ఏది నిజము కాదు?
   1. తయారీ వస్తువులపై పన్ను లేకుండా దిగుమతి చేసుకొనుట
   2. పన్నులేకుండా భారత నేత వస్త్రములు యు.కె.లో దిగుమతి
   3. బ్రిటిష్‌వారు భారతములో జనుపనార పరిశ్రమను అభివృద్ధి పరచుట
   4. భారత దేశములో కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమలు తగ్గిపోవుట

7. పేదరికంపై ప్రత్యక్ష ఆక్రమణ అనే వ్యూహరచన ఈ క్రింది వాటిలో ఒకటి భాగం కాదు?
   1. సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకము
   2. జవహర్ రోజగార్ యోజనా
   3. జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకము
   4. కుటుంబ నియంత్రణ పథకము

8. భారత దేశం ఎక్కువ మొత్తంలో వ్యాపారము చేసే దేశాలు?
   1. ఈస్ట్-యూరోపియన్ దేశాలు
   2. ఒపేక్ దేశాలు
   3. అభివృద్ధి చెందిన ఒపేక్ కాని దేశాలు
   4. డి.ఇ.సి.డి. దేశాలు

9. హైపోతిసిస్ (ప్రాక్‌కల్పన) అనేది
   1. లక్ష్యాలనుబట్టి వాస్తవికత
   2. కల్పనలో వాస్తవికత లేకపోవడం
   3. నిర్దిష్టమైన వాటిని ఊహించే శక్తి
   4. పై దానిలో ఏదీ కాదు

10. సంతులిత వృద్ధి అనే భావన క్లాసికల్‌కు సంబంధించినది?
    1. సహజ ఆర్థిక శాస్త్రము అనే భావన
    2. పూర్తి ఉద్యోగిత సమతౌల్య భావన
    3. మార్కెట్ల విధులు
    4. అభిప్రాయ సిద్ధాంతము

11. విలువను బట్టి పన్నును ఒక వస్తువుపై విధించడం ఊహించుము. ఆ వస్తువు యొక్క ధర పెరిగినపుడు దాని వ్యాకోచత్వ డిమాండు?
    1. శూన్యము
    2. అనంతము
    3. ఒకటి
    4. ఒకటి కన్నా ఎక్కువ

12. గోల్డ్ స్టాండర్డ్‌లో సర్దుబాటును వివరించునది?
    1. ధర-నాణెం-ప్రవాహ పద్ధతి
    2. అస్థిర మారకపు రేటు
    3. జాతీయ ఆదాయంలో అసమానతలు
    4. మారకపు రేట్లు

13. ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయోత్పత్తికన్న మార్కెట్ ధరలలో జాతీయోత్పత్తి ఎక్కువగా ఉండుటకు కారణం?
   1. పరోక్షపు పన్నులు
   2. సబ్సిడీలు
   3. పరోక్షపు పన్నులు - సబ్సిడీలు
   4. పరోక్షపు పన్నులు + సబ్సిడీలు
14. భారత దేశంలో లార్డ్ కరన్‌వాలీస్ ప్రవేశపెట్టినది?
   1. జమిందారీ పద్ధతి     2. మహల్‌వారీ పద్ధతి
   3. మనసబదారీ పద్ధతి    4. రైత్వారీ పద్ధతి
15. గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ అతి తక్కువ ప్రభావము చూపడానికి కారణము?
   1. సంతాన నిరోధక పద్ధతులు అందుబాటులో లేకుండుట
   2. సాంఘిక పురాతన భావము మరియు మానసిక లక్షణాలు
   3. తగినంత నిధులు లేకుండుట
   4. ప్రణాళికా లోపము
16. దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమ దీని సహాయముతో స్థాపించబడినది?
   1. యు.కె.
   2. యు.ఎస్.ఎ.
   3. యు.ఎస్.ఎస్.ఆర్
   4. వెస్ట్ జర్మనీ
17. 1853లో భారత దేశములో మొట్టమొదటి రైలు ప్రయాణం ఎక్కడ నుండి ప్రారంభించబడినది?
   1. బొంబాయి నుండి థాణె
   2. ఢిల్లీ నుండి మీరట్
   3. హౌరా నుండి బర్ద్వాన్
   4. బొంబాయి నుండి ఢిల్లీ
18. భారతదేశంలోని అతిపెద్ద వాణిజ్య బ్యాంకు?
   1. ఆర్.బి.ఐ.
   2. ఎస్.బి.ఐ.
   3. ఐ.డి.బి.ఐ.
   4. ఎక్సిమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
19. మొట్టమొదటి నూలు పరిశ్రమ ఎక్కడ స్థాపించబడినది?
   1. బొంబాయి
   2. మద్రాసు
   3. కలకత్తా దగ్గర ఉన్న ఫోర్ట్ గ్లోస్టర్
   4. అహ్మదాబాద్
20. ...... బడ్జెట్‌లో రాబడి మరియు రుణము సమానము?
   1. మిగులు     2. లోటు
   3. సమతల     4. పైవానిలో ఏదీ కాదు
21. భారత దేశంలో హరిత విప్లవం బాగా విజయవంతమైనది దీనితో?
   1. గోధుమలు మరియు వరి
   2. గోధుమలు మరియు బంగాళాదుంపలు
   3. ఆవాలు మరియు నూనె-గింజలు
   4. టీ మరియు కాఫీ
22. పన్నెండవ ఆర్థిక సంఘము యొక్క ముఖ్య అధికారి ఎవరు?
   1. రాజా చెల్లయ్య     2. వై.బి. చవాన్
   3. కేల్‌కర్     4. ఎ.ఎమ్. ఖుస్రో
23. ఏ సంవత్సరంలో మొదటి 20-పాయింట్ పథకాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించినది?
   1. 1973     2. 1974
   3. 1975     4. 1976
24. బ్రిటిష్ పరిపాలనలో భారతీయ పేదరికము మరియు ఆర్థిక వ్యవస్థ అనే దాని గురించి దాదాబాయి నౌరోజి ఏ పుస్తకములో వ్రాసెను?
   1. ఇండియన్ ఎకానమీ అండర్ బ్రిటిష్ రాజ్
   2. బ్రిటిష్ రూల్ అండ్ ఎకనామిక్ డ్రైన్ ఆఫ్ ఇండియా
   3. ఎకనామిక్ డ్రైన్ అండ్ పావర్టీ ఆఫ్ ఇండియా
   4. పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా
25. 'Stage of growth' అనే సిద్ధాంతము ఎవరితో ముడిపడినది?
   1. సైమన్ కుజినట్స్
   2. కోలిన్ క్లార్క్
   3. పాల్ సామ్యుల్‌సన్
   4. డబ్ల్యు.డబ్ల్యు. రాస్టో
26. వ్యాపారము వలన పూర్తిగా లాభములేకుండుట వలన వ్యాపారము లేకుండుట?
   1. స్నేహ పూర్వక దేశాల మధ్య వ్యాపారము
   2. పొరుగువారి మధ్య వ్యాపారము
   3. దేశాల మధ్య వ్యాపారము లేకుండుట
   4. వ్యాపారము వలన పూర్తిగా లాభము లేకపోవడం వలన వ్యాపారము లేకుండుట
27. భారత దేశంలో అత్యధికముగా బొగ్గును ఉత్పత్తి చేసే రాష్ట్రము ఏది?
   1. వెస్ట్ బెంగాల్     2. మధ్య ప్రదేశ్
   3. ఒరిస్సా     4. బీహార్

28. RBI యొక్క ప్రస్తుత గవర్నరు ఎవరు?

1. రంగరాజన్ 2. వై.బి.రెడ్డి

3. అహ్లువాలియా 4. డాక్టర్ మన్‌మోహన్ రెడ్డి

29. పొదుపు దేనికి ప్రాతినిధ్యము వహిస్తుంది?

1. ఆదాయ చక్రీయ ప్రవాహాలలో పెరుగుదల

2. ఘనాత్మకంగాను మరియు రుణాత్మకంగాను

3. చక్రీయ ప్రవాహములో తరుగుదల

4. పైవి ఏదీ కాదు

30. పదకొండవ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యము (టార్గెట్) ఎంత?

1. 7% 2. 8.5%

3. 9% 4. 9.2%

31. రెండు రంగాల నమూనా సమతౌల్యంలో ఉండటానికి కావలసిన పరిస్థితులు?

1. సమిష్టి ఆదాయము = సమిష్టి వ్యయము

2. పొదుపులు = పెట్టుబడుల

3. ఎగుమతులు = దిగుమతులు

4. పన్నులు = ప్రభుత్వ వ్యయము

32. ఈ క్రింది వాటిలో ఒకటి ద్రవ్యం సృష్టించే ఏజెన్సీ కాదు?

1. కుటుంబములు మరియు రాబడి

2. వాణిజ్య బ్యాంకులు

3. కేంద్ర బ్యాంకు

4. ప్రభుత్వము

33. ఒక పరిశ్రమ ఎప్పుడు ఖాయిలా పడుతుంది?

1. నిరంతరంగా మిగులు ఉత్పత్తి లేకుండపోవుట

2. ఆదాయ రాబడుల అనుగుణంగా ద్రవ్య ప్రవాహము పెరుగుట

3. ఖర్చులు పోగా మిగిలిన లాభాలు ఉండవలసిన దానికన్నా తక్కువ ఉండుట

4. ధనము ద్వారా కన్నా చెక్కుల ద్వారా ధనమును ఎక్కువగా తీసుకొను ఉన్ముఖత

34. ఒక ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్–పబ్లిక్ రంగాల సహజీవనాన్ని ఏమని పిలుస్తారు?

1. నియంత్రణ ఆర్థిక వ్యవస్థ

2. పెట్టుబడిదారీ విధానము

3. మధ్యంతర రంగము

4. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

35. ఉపాంత వ్యవసాయ భూమి పరిమితి?

1. ఒక హెక్టేరు కంటే తక్కువ

2. ఒకటి మరియు రెండు హెక్టేర్ల మధ్య

3. రెండు నుండి నాలుగు హెక్టేర్ల మధ్య

4. నాలుగు నుండి పది హెక్టేర్ల మధ్య

36. ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యక్ష పద్ధతి ఈ క్రింది వాటిలో ఏది?

1. మరణ (Estate) సుంకము

2. సంపదపై పన్ను

3. ఆదాయ లాభాల పన్ను

4. వ్యవసాయ భూమిపై గరిష్ట పరిమితి

37. జాతీయ ఆదాయము ఎక్కువ మొత్తములో ఏ రంగము నుండి వచ్చు చున్నది?

1. ప్రభుత్వ రంగము

2. ప్రైవేటు రంగము

3. స్థానిక రంగము

4. పైవాటిలో ఏదీ కాదు

38. వినియోగదారుని మిగులు అనే భావన ఏ విధానములో ఉపయోపడుతుంది?

1. ద్రవ్య విధానములో

2. పన్నుల విధానములో

3. పెట్టుబడుల విధానములో

4. కారకాల ప్రతిఫలాలు నిర్ణయించడంలో

39. భారత దేశ ప్రజల ఆర్థిక సంక్షేమము అనేది ఈ క్రింది వాటిలో ఒకదానికి సంబంధము లేదు?

1. ట్రికల్–డౌన్ బెనిఫిట్

2. వినియోగ వస్తువుల అధిక దిగుమతులు

3. నిలకడతో కూడిన వృద్ధి

4. అసమానతలలో తగ్గింపు

40. భారత ఆర్థిక వ్యవస్థ యొక్క ఆర్థికాభివృద్ధి సూచిక తెలుపుము?

A. ప్రధాన రంగము నుండి వచ్చే స్థూల జి.డి.పి.

B. ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాపక మార్పులు

C. వ్యవసాయ రంగము నుండి పారిశ్రామిక రంగమునకు నిత్యాత్మక మార్పు

D. కలయికల వృద్ధి లేక రూపాంతరము

పై వానిలో :

1. B,C మరియు D సరియైనవి

2. A,B మరియు C సరియైనవి

3. A,C మరియు D సరియైనవి

4. B మరియు C మాత్రమే సరియైనవి

41. 2006 సం.లో ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకము యొక్క నిజాలను పరిశీలింపుము?

A. నైపుణ్యములేని వారికి 100 రోజుల ఉపాధి గ్యారంటీ పథకము

B. కేంద్ర ప్రభుత్వము ఈ పథకము నడుపుతుంది

C. ఈ పథకములో జాతీయ ఆహారము కాదు పని అనే పథకము కలసినది

D. గ్రామీణ ప్రాంతాల రక్షణ అనేది ఈ పథకం ముఖ్య లక్ష్యం

పైవాటిలో :

1. A,B మరియు C లు సరియైనవి
2. B,C మరియు D లు సరియైనవి
3. A,B మరియు D లు సరియైనవి
4. A,C మరియు D లు సరియైనవి

42. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి ఈ క్రింది వాటిలో ఒకటి ముఖ్య కారణము?

1. అధిక జనసాంద్రత
2. మూలధన కొరత
3. వినియోగం కాని మానవ వనరులు మరియు సహజ వనరుల సహజీవనం
4. స్వల్ప తలసరి ఆదాయము

43. ప్రొ. డబ్ల్యు.డబ్ల్యు. రోస్టో ఆర్థికాభివృద్ధికి కొన్ని దశలను సూచించెను. అవి ఏమనగా?

1. సాంప్రదాయిక సంఘము
2. ప్లవన దశ
3. డ్రైవ్ టు మెచ్యూరిటీ
4. అధిక వినియోగ దశ కాలము

44. భారత దేశపు విదేశ వ్యాపారములో కరంటు ఎకౌంటులో అధిక మొత్తములో ఉన్న అదృశ్యాలు ఏవి?

1. విదేశీ ద్రవ్యము
2. పర్యటన
3. బదిలీ చేయబడిన చెల్లింపులు
4. రవాణా

45. భారత దేశము యొక్క భారీ మొత్తములో ఎగుమతులు ఎక్కడికి వెళ్ళుచున్నవి?

1. ఇంగ్లాడు (U.K)
2. చైనా
3. యు.ఎస్.ఎ
4. యు.ఎ.ఇ

46. ఈ క్రింది వస్తువులలో దేని విలువ 2004 సంవత్సరంలో ప్రపంచ మార్కెట్‌లో భారత దేశపు శాతము వంతు అత్యధికముగా ఉండినది?

1. టీ
2. వస్త్రాలు
3. బియ్యం
4. ఇనుము

47. 2005-2006 సంవత్సరములో భారత దేశానికి అధిక మొత్తములో నిధులకు మూలము?

1. జపాన్
2. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్
3. ప్రపంచ బ్యాంకు
4. యు.ఎన్.డి.పి.

48. అతి తక్కువ లింగ నిష్పత్తి (స్త్రీ, పురుష) గల రాష్ట్రము?

1. కేరళ
2. తమిళనాడు
3. ఆంధ్ర ప్రదేశ్
4. హరియాణా

49. అనేక రకాల శక్తులలో ప్రభుత్వము ఎక్కువగా ఆధారపడేది?

1. అణు విద్యుత్
2. థర్మల్ విద్యుత్
3. పవన విద్యుత్
4. జల విద్యుత్

50. సూచిక అంకెలను లెక్కించిన వారిలో ఒకరు?

1. ఫిషర్
2. ఎడ్జ్‌వర్త్
3. పిగు
4. డాల్టన్

51. డబ్ల్యు.జె. బౌమల్ ఉద్దేశ్య ప్రకారము ప్రత్యక్ష ద్రవ్య డిమాండు వీటిపై ఆధారపడును?

1. ఆదాయము మరియు వడ్డీ రేటు
2. వడ్డీ రేటు మరియు బాండ్లు ధరలు
3. ద్రవ్య సప్లై మరియు ఆదాయము
4. వడ్డీ రేటు మరియు ద్రవ్య సప్లై

52. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఒకటి తప్ప అన్ని కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది?

1. 500 రూపాలయ నోటు
2. 100 రూపాయల నోటు
3. 10 రూపాయల నోటు
4. 1 రూపాయి నోటు

53. NABARD డైరెక్టుగా వీటికి లోను (అప్పు) ఇస్తుంది?

1. చిన్న రైతులకు
2. గ్రామ చేతిపనివారికి
3. చిన్న వ్యాపారులకు
4. పైవాటిలో దేనికి కాదు

54. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేది ఒక?

1. ఆర్.బి.ఐ. యొక్క సహాయక సంస్థ
2. ఆర్.బి.ఐ. యొక్క భాగము
3. స్వతంత్ర ప్రభుత్వ రంగ సంస్థ
4. ప్రైవేటు రంగ బ్యాంకు

55. భారత దేశంలో కుటీర మరియు లఘు పరిశ్రమలకు ముఖ్యమైన పాత్రను పోషించు చున్నవి ఎందుకనగా?

1. ఉద్యోగ అవకాశము పెంపొందుచున్నవి
2. ఆర్థిక శక్తి కేంద్రీకరణ తగ్గించుచున్నవి
3. ఆర్థిక అసమానతలు తగ్గించుచున్నవి
4. పైవన్నియు

56. భారత దేశంలో నగరీకరణ పెరగటానికి కారణమేమిటి?

1. నగరంలో పరిశ్రమలు మరియు వ్యాపారము పెరుగుట వలన
2. గ్రామీణ ప్రాంతాలలో అధిక జనాభా వత్తిడి
3. వ్యవసాయ రంగములో అల్ప ఉత్పాదకత
4. పైవన్నియు

57. భారత దేశంలో ధరల పెరుగుదల మరియు ద్రవ్యోల్బణము పెరగటానికి కారణము ఏమిటి?

1. BoP పైన ప్రతికూల ప్రభావము
2. పెట్టుబడులపై ప్రతికూల ప్రభావము
3. ఆదాయ అసమానతలు
4. పైవన్నియు

58. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక మొదలు పెట్టినది ఏ సంవత్సరంలో?

1. జనవరి 1, 1989    2. జనవరి 1, 1990
3. ఏప్రిల్ 1, 1992    4. ఏప్రిల్ 1, 1991

59. భారత జాతీయ ఆదాయములో ప్రాథమిక రంగము యొక్క సముచిత శాతము ఎంత?

1. 40    2. 50
3. 60    4. 70

60. భారత దేశ ప్రణాళికా సంఘ చైర్మన్?

1. భారత ప్రెసిడెంటు
2. భారత ప్రధాని
3. ఆర్థిక మంత్రి
4. పై ముగ్గురు రొటేషన్ (ఒకరి తర్వాత ఒకరు వంతులు) పద్ధతిలో

61. ఆహారము మరియు ఎరువుల సబ్సిడీలు వీటిలో ఇమిడి ఉన్నాయి?

1. ఆదాయ రుణము    2. రాబడి రుణము
3. విధాన రుణము    4. పైవన్నియు

62. కేంద్ర ప్రభుత్వము యొక్క పెట్టుబడి వసూళ్ళ పెద్ద మూలధారమును తెలుపుము?

1. మార్కెటు రుణాలు    2. బహిర్గత రుణాలు
3. చిన్న పొదుపులు    4. ప్రావిడంట్ ఫండ్

63. భారత దేశంలో ఎక్కువ పట్టణాలు కలిగిన రాష్ట్రము ఏది?

1. మహారాష్ట్ర    2. ఉత్తరప్రదేశ్
3. మధ్య ప్రదేశ్    4. తమిళనాడు

64. ఆదాయము మరియు వ్యయముకు సంబంధించిన ప్రభుత్వ విధానాన్ని ఏమని పిలుస్తారు?

1. ద్రవ్య విధానము    2. వ్యాపార విధానము
3. ఆర్థిక విధానము    4. కోవ విధానము

65. ఈ క్రింది వాటిని జత పరుచుము:

A. నాగార్జున సాగర్    1. వెస్ట్ బెంగాల్
B. హీరాకుడ్    2. ఒరిస్సా
C. దామోదర్ వాలీ    3. ఆంధ్ర ప్రదేశ్
    4. కర్నాటక

| | A | B | C |
|---|---|---|---|
| 1 | 1 | 2 | 3 |
| 2. | 4 | 3 | 2 |
| 3. | 3 | 2 | 1 |
| 4. | 2 | 1 | 4 |

66. భారత దేశంలో, రాష్ట్రమునకు అత్యధిక ఆదాయము దీని నుండి లభించును?

1. అమ్మకపు పన్ను
2. భూమిపై వచ్చే రాబడి
3. వ్యవసాయముపై ఆదాయపు పన్ను
4. రాష్ట్ర ఎక్సైజు సుంకము

67. అధిక లాభాలు గడించే భారత ప్రభుత్వ వ్యవస్థ ఏది?

1. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
2. ఆయిల్ అండ్ నాచ్యురల్ గాస్ కమీషన్
3. మహానగర్ టెలిఫోన్ నిగమ్
4. పైవి ఏదీకాదు

68. భారత దేశ పేదరికపు రేటు?

1. 32%    2. 40%
3. 35%    4. 37%

69. మల్టీనేషనల్స్ విషయములో భారత పారిశ్రామిక విధానము ఇటీవల కాలంలో ఎలా ఉంది?
   1. భారత దేశం వారిని ప్రోత్సాహిస్తుంది
   2. భారత దేశం వారిని నిరుత్సాహపరుస్తుంది
   3. భారత దేశము వారి యాజమాన్యమును ఎక్కువ అయ్యేటట్టు చేస్తుంది
   4. వారిని అసలే ముట్టుకోవడం లేదు
70. వ్యాపార బిందువు (Trade Point) అంటే ఏమిటి?
   1. కేంద్రీకృతంగా నియమితమైన స్టాక్ మార్కెట్
   2. ఎగుమతులు ప్రముఖంగా కలిగిన వ్యవస్థ
   3. ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ డేటా నెట్‌వర్క్
   4. భారత ఆర్థిక సంస్థల సమీక్ష
71. మానవ అభివృద్ధి సూచికలో అంశము కానిది?
   1. భారత దేశములో ఆయుస్సు సంభావ్యత
   2. అక్షరాస్యత రేటు మరియు పాఠశాల సగటు సంవత్సరాలు
   3. శిశు మరణాల రేటు
   4. ఆదాయము
72. ఈ క్రింది వాటిలో ఏది బదిలీ చెల్లింపు?
   1. సాంఘిక భద్రతా చెల్లింపులు
   2. సబ్సిడీలు
   3. గ్రాంట్లు
   4. వృద్ధాప్య పెన్షన్లు
73. లక్ష్య ప్రజా పంపిణి విధానము భారత దేశంలో ఈ సంవత్సరము నుండి అమలుపరచబడింది?
   1. 1991 2. 1995
   3. 1997 4. 2001
74. అనుకూల చెల్లింపుల శేషాన్ని (BoPని) ఏ విధంగా సాధించవచ్చును?
   1. క్రమంగా ఎగుమతులు పెంచడము
   2. దిగుమతులను తగ్గించడము
   3. 1. మరియు 2. రెండునూ
   4. పైవేవీ కాదు
75. అభివృద్ధి కొరకు భారీ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని వాదించిన అభివృది సిద్ధాంతము?
   1. క్రిటికల్ మినిమమ్ ఎఫర్ట్
   2. బిగ్ పుష్
   3. అసంతులిత
   4. సంతులిత వృద్ధి
76. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా?
   1. వ్యవసాయ రంగం
   2. అప్రధాన రంగం
   3. సేవల రంగం
   4. ఎగుమతులకు అనుకూలముగా ఉండునట్టు చేయు రంగము
77. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ జనాభా సుమారు?
   1. $7\frac{1}{2}$ కోట్లు 2. 7 కోట్లు
   3. $6\frac{1}{2}$ కోట్లు 4. 6 కోట్లు
78. ఇటీవలి సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ వృద్ధి రేటు సుమారు?
   1. $1\frac{1}{2}$ % 2. $2\frac{1}{2}$ %
   3. $\frac{1}{2}$ % 4. $7\frac{1}{2}$ %
79. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఈ నదిపై నిర్మించారు?
   1. గోదావరి 2. కృష్ణ
   3. పెన్నా 4. వంశధార
80. ఆంధ్ర ప్రదేశ్ మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో, సాగుబడి ప్రాంతం అనుపాతం సుమారు?
   1. $\frac{2}{5}$ వ భాగం 2. $\frac{1}{3}$ వ భాగం
   3. $\frac{2}{3}$ వ భాగం 4. సగము
81. జాతీయ వ్యవసాయ కమీషన్ ప్రకారం వ్యవసాయ రంగంలో ఉద్యోగిత కలిగిన సంభావ్య అత్యధికత?
   1. పప్పు పంటలలో కలదు
   2. నూనెగింజలలో కలదు
   3. కాయ ధాన్యాలలో కలదు
   4. ఉద్యాన కృషి పంటలలో కలదు
82. దేశము యొక్క స్థూలజాతీయోత్పత్తి స్థూల దేశీయ ఉత్పత్తి కన్నా అధికము ఒకవేళ?
   1. ఎగుమతులను మించి దిగుమతులున్నచో
   2. ధరలు క్షీణిస్తే
   3. దిగుమతులను మించి ఎగుమతులున్నచో
   4. నికర విదేశ ఆదాయం ధనాత్మకంగా ఉన్నచో
83. ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర ఆదాయాన్ని అంచనా వేసేవారు?
   1. రాష్ట్ర ప్రణాళికా బోర్డు
   2. అర్థ గణాంక డైరెక్టరేటు
   3. ప్రధాన విత్త కార్యదర్శి
   4. కేంద్ర గణాంక శాఖ

84. ఆంధ్ర ప్రదేశ్‌లో 2006-07 సంవత్సరంలో ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం సుమారు?

1. రూ. 30,000 2. రూ. 25,000
3. రూ. 40,000 4. రూ. 20,000

85. ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర ఆదాయాన్ని అంచనా వేయడానికి పాటిస్తున్న పద్ధతి?

a. ఉత్పత్తి పద్ధతి
b. ఉత్పాదకాల పద్ధతి
c. వ్యయ పద్ధతి
d. ఆదాయ పద్ధతి

1. a మరియు b సరి అయినది
2. a,b మరియు c సరి అయినది
3. c మరియు d సరి అయినది
4. అన్నీ సరి అయినవే

86. భారత జాతీయాన్ని దీని సహాయముతో లెక్కింపబడును?

1. ఆదాయ పద్ధతి
2. ఉత్పత్తి పద్ధతి
3. వ్యయ పద్ధతి
4. అన్ని పద్ధతులు

87. భారత జాతీయ మానవ అభివృద్ధి నివేదిక 2001 ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ?

1. భారత దేశానికి సమానం
2. భారత దేశపు విలువ కన్నా అధికం
3. భారత దేశపు విలువ కన్నా తక్కువ
4. భారత HDI సూచిక విలువలో $\frac{1}{4}$ వ భాగము

88. ఆంధ్ర ప్రదేశ్ రెండవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడిలో వ్యవసాయ తత్సంబంధ కలాపాల రంగం వాటా సుమారు?

1. 20% 2. 15%
3. 10% 4. 5%

89. ఆంధ్ర ప్రదేశ్ 10వ పంచవర్ష ప్రణాళికలో మొత్తం ప్రణాళిక మొత్తంలో అత్యధికవాటా?

1. ఇంధన (పవర్) రంగం
2. నీటి పారుదల రంగం
3. సాంఘిక రంగం
4. గ్రామీణాభివృద్ధి రంగానికి ఇవ్వబడినది

90. 2005-06లో ఆంధ్ర ప్రదేశ్‌లో సగటు కమతా పరిమాణం సుమారు?

1. $1\frac{1}{4}$ హెక్టేర్లు 2. $1\frac{1}{4}$ ఎకరాలు
3. $2\frac{1}{4}$ హెక్టేర్లు 4. 4 ఎకరాలు

91. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తము ప్రధానంగా (main) పనిచేసేవారిలో, వ్యవసాయ కూలీల వాటా సుమారు?

1. $\frac{1}{4}$ వ భాగం 2. $\frac{1}{3}$ వ భాగం
3. $\frac{2}{3}$ వ భాగం 4. సగము

92. 2004-05లో ఆంధ్ర ప్రదేశ్‌లో దున్నబడిన భూమిలో 3వ భాగం కలిగిన అతిపెద్ద పంట?

1. బియ్యం 2. నూనె గింజలు
3. పత్తి 4. వేరుశనగ

93. ఇటీవలి సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌లో బియ్యం ఉత్పాదకత సుమారు?

1. 200 కిగ్రా హెక్టేరుకు
2. 2200 కిగ్రా హెక్టేరుకు
3. 2400 కిగ్రా హెక్టేరుకు
4. 2700 కిగ్రా హెక్టేరుకు

94. భారత్‌లో మిరపకాయుల పంట విస్తీర్ణం మరియు ఉత్పత్తిలో ఆంధ్ర ప్రదేశ్ స్థానం?

1. మొదటి స్థానం
2. రెండవ స్థానం
3. మూడవ స్థానం
4. నాలుగవ స్థానం

95. వేరుశనగ ఏకపంటగా (monocrop) వేసే జిల్లా?

1. వరంగల్లు
2. అనంతపురం
3. పశ్చిమ గోదావరి
4. కర్నూలు

96. ఇటీవలి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం సాగుబడి విస్తీర్ణంలో టాంకుల వాటా సుమారు?

1. 10% 2. 15%
3. 20% 4. 25%

97. ఆంధ్ర రైతులు సంస్థాపరమైన పరపతిని దీని నుండి పొందుతారు?

1. వాణిజ్య బ్యాంకుల నుండి
2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల నుండి
3. ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకుల నుండి
4. అన్నింటి నుంచి పొందుతున్నారు

98. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో స్త్రీల అక్షరాస్యత రేటు సుమారు?
   1. 40%   2. 50%
   3. 60%   4. 70%

99. మొక్క జొన్న పంట ప్రధానంగా పండుతుంది?
   1. ఉత్తర తెలంగాణాలో
   2. రాయలసీమలో
   3. దక్షిణ తెలంగాణాలో
   4. ఉత్తర తీర ప్రాంత ఆంధ్రాలో

100. ఆంధ్రప్రదేశ్ 10వ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు మరియు ఖననముకు (మైనింగ్) కేటాయించిన వాటా మొత్తం ప్రణాళికా వ్యయంలో సుమారు?
   1. 2%   2. 10%
   3. 5%   4. 15%

101. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అటవుల అనుపాతం సుమారు?
   1. 10వ భాగం   2. 4వ భాగం
   3. 10లో 3 భాగాలు   4. 3వ భాగం

102. ఆంధ్ర ప్రదేశ్‌కు అనల్పమైన వర్షపాతం ప్రధానంగా?
   1. ఉత్తర–తూర్పు రుతు పవనాల వలన
   2. నైరుతి రుతు పవనాల వలన
   3. దక్షిణ–తూర్పు రుతు పవనాల వలన
   4. తూర్పు రుతు పవనాల వలన

103. ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అవస్థాపన కార్పొరేషన్ (APIIC) స్థాపించిన పారిశ్రామిక వాడల సంఖ్య సుమారు?
   1. 250   2. 350
   3. 750   4. 850

104. తెలంగాణాలో మధ్యవర్తుల తొలగింపును క్రింది చట్టం వలన అమలు చేసినారు?
   1. రైతువారీ చట్టం, 1948
   2. జాగీర్‌దారీ చట్టం, 1949
   3. కౌలు, వ్యవసాయ భూముల చట్టం
   4. ట్రైబల్ చట్టము

105. ఆంధ్ర ప్రదేశ్‌లో అధిక సంఖ్యలో ఉన్న వ్యవసాయ కమతాలు?
   1. సన్నకారు రైతులవి
   2. సన్నకారు మరియు చిన్న రైతులవి
   3. చిన్న మరియు మాధ్యమిక రైతులవి
   4. పెద్ద మరియు మాధ్యమిక రైతులవి

106. పరస్పర సహాయ సహకార సంఘాల చట్టాన్ని (MACS Act) ఆంధ్ర ప్రదేశ్ ఆమోదించిన సంవత్సరం?
   1. 1995   2. 1998
   3. 2005   4. 2006

107. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా పట్టణాన్ని (Pharma City) ఇక్కడ అభివృద్ధి చేస్తున్నారు?
   1. విశాఖపట్టణంలో
   2. నెల్లూరులో
   3. కడపలో
   4. తిరుపతిలో

108. ఆంధ్ర ప్రదేశ్ 2020 నివేదిక ఆశించిన సాలాన వృద్ధి రేటు సుమారు?
   1. 5%   2. 10%
   3. 15%   4. 12%

109. 2006 ఎమ్.ఎస్.ఎమ్.ఇ.డి. (MSMED) చట్టం ప్రకారం చిన్న పరిశ్రమల యంత్ర పరికరాలలో ఉండు స్థిర పెట్టుబడి?
   1. రూ.25 లక్షల వరకు
   2. రూ.25 లక్షల నుంచి రూ.1 కోటి వరకు
   3. రూ.25 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు
   4. రూ.2 $\frac{1}{2}$ కోట్లు మించకుండా

110. 2007 సంవత్సరం వరకు SSI (చిన్న పరిశ్రమల రంగానికి) ప్రత్యేకించిన వస్తువుల సంఖ్య?
   1. 214   2. 100
   3. 104   4. 114

111. ఆంధ్ర ప్రదేశ్ గరిష్ట పరిమితుల (వ్యవసాయ కమతాల) చట్టాన్ని సవరించి తీక్షణంగా గరిష్ట పరిమితులను తగ్గించినది ఈ సంవత్సరములో?
   1. 1953   2. 1963
   3. 1973   4. 1983

112. 2005 సంవత్సరం ఆర్థిక సర్వే ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో కల ఎంటర్‌ప్రైజెస్ (Enterprises) సంఖ్య సుమారు?
   1. 40 లక్షలు   2. 30 లక్షలు
   3. 20 లక్షలు   4. 10 లక్షలు

113. శ్రీ (SRI) వ్యవసాయం ఆంధ్ర ప్రదేశ్‌లో పాటిస్తున్నారు దాని పూర్తి అర్థం?
   1. సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్
   2. సిస్టమ్ ఆఫ్ రెనొవేషన్ ఆఫ్ ఇర్రిగేషన్
   3. సిస్టమ్ ఆఫ్ రీయూజ్ ఆఫ్ ఇర్రిగేషన్
   4. స్ప్రింక్లర్

114. పోలవరం నీటి పథకం క్రింది జిల్లాలో కలదు?
   1. తూర్పు గోదావరి
   2. పశ్చిమ గోదావరి
   3. విజయనగరం
   4. కరీంనగర్

115. ఆంధ్ర ప్రదేశ్‌కు భారత్‌లో క్రింది వానిలో ప్రధాన పాత్ర కలదు?
1. మందులు మరియు తత్సంబంధ పరిశ్రమ
2. సిమెంటు పరిశ్రమ
3. చక్కెర పరిశ్రమ
44. ఇవి ఏవీ కావు

116. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతం (2007) తెల్ల రేషను కార్డులు కలిగి ఉన్నవారు సుమారు?
1. ఒక లక్ష 2. 170 లక్షలు
3. 17 లక్షలు 4. 25 లక్షలు

117. సుమారుగా ఈ క్రింది సంఖ్య జాతీయ రహదారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము గుండా పోవును?
1. 10 2. 15
3. 20 4. 25

118. గ్రామ ప్రాంతాలకు ప్రభుత్వ సేవల ప్రయోజనాలను అతిసమీపంగా అందించడానికి గల పథకం?
1. రాజీవ్ ఇంటర్నెట్ గ్రామ పథకం
2. జవహర్ లాల్ జ్ఞాన కేంద్రాలు
3. ఇ–సేవా కేంద్రాలు
4. ఇవి ఏవీ కావు

119. యు.ఎన్.డి.పి.వారు నిర్మిస్తున్న మానవ అభివృద్ధి సూచికలో తలసరి ఆదాయాన్ని లెక్కలోనికి దీనిని తీసుకొంటారు?
1. నికర జాతీయ ఉత్పత్తి (NNP) తలసరి ఆదాయం
2. స్థూల దేశీయ ఉత్తత్తి (GDP) తలసరి ఆదాయం
3. స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) తలసరి ఆదాయాన్ని అమెరికా డాలరులో (US $) కొనగల స్థోమత సమానత్వం ప్రకారం
4. స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) తలసరి ఆదాయాన్ని అమెరికా డాలర్లలో (US $) మార్కెటు మారకం రేటు ప్రకారం

120. భారత స్థూల దేశీయ ఉత్పత్తికి(GDPకి) ప్రస్తుతం సేవల రంగం సమకూర్చే వాటా సుమారు?
1. 70% మించి 2. 50% మించి
3. 25% 4. 30%

121. ఇటీవలి సంవత్సరంలో భారత మొత్తం ఉద్యోగితలో సేవల రంగం వాటా సుమారు?
1. నాలుగవ భాగం 2. మూడవ భాగం
3. సగం 4. సగానికి పైగా

122. ఆంధ్ర ప్రదేశ్ మొదటి పంచవర్ష ప్రణాళికలో అంచనా వేసిన పెట్టుబడి సుమారు?
1. రూ. 100 కోట్లు 2. రూ. 200 కోట్లు
3. రూ. 250 కోట్లు 4. రూ. 300 కోట్లు

123. గనులను క్రింది వానిలో పరిగణిస్తారు?
1. వ్యవసాయ రంగం
2. పారిశ్రామిక రంగం
3. తృతీయ రంగం
4. అవస్థాపన సౌకర్యాల రంగం

124. ఆహార ధాన్యాల క్రింద వానిని పరిగణిస్తారు?
1. గోధుమ మరియు బియ్యం
2. మిలెట్లు
3. పప్పులు
4. ఇవన్నీ

125. 2005–06లో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థకు చౌక ధరల దుకాణాలు సుమారు?
1. 32000 2. 22000
3. 42000 4. 52000

126. 2005–06 మొత్తం జారీచేసిన కార్డులలో, తెల్లకార్డుల వాటా సుమారు?
1. సగం 2. 60% సమీపాన
3. 75% సమీపాన 4. మూడవ భాగం

127. 2008లో రూ.2 కిలో బియ్యము పథకం ప్రారంభానికి ముందు తెల్లకార్డు ఉన్న వారికి బియ్యాన్ని ఇలా అమ్మారు?
1. రూ. 4/కిగ్రా 2. రూ. 4.25/కిగ్రా
3. రూ. 3.25/కిగ్రా 4. రూ. 5.25/కిగ్రా

128. మొత్తం అన్నిరకాల బావుల సాగు నీరు వైశాల్యంలో?
1. గొట్టపు బావుల నీటపారుదల సుమారు సాధారణ బావుల కన్న రెండింతలు
2. రెండు రకాల బావులు దాదాపు సమాన వాటాలు కలిగి ఉన్నాయి
3. గొట్టపు బావుల సాగు సాధారణ బావులకన్న తక్కువ
4. అన్నీ సరి అయినవి కావు

129. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇటీవల సం.లో సాగు భూమిలో ఆహార, ఆహారేతర ధాన్యాల నిష్పత్తి వరుసగా సుమారు?
1. 66% : 34% 2. 34% : 66%
3. 75% : 25% 4. 80% : 20%

130. ఇటీవలి సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్టు హోటళ్ళ స్థాపనను ప్రోత్సహిస్తున్నది. దీని ముఖ్యోద్దేశం?
1. విదేశ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI) ఆకర్షించుట
2. పర్యటకులను ఆకర్షించుట
3. తర్ఫీదైన యువకులకు ఉద్యోగములు సమకూర్చుట
4. పేదలకు సేవ చేయుట

131. ఆంధ్ర ప్రదేశ్‌లో జమీందారీ పద్ధతిని క్రింది చట్టం ద్వారా నిర్మూలించారు?

1. 1947 2. 1948

3. 1956 4. 1949

132. పేదలకు మరియు ఇతర బలహీన వర్గాలకు పంపిణీ చేసిన భూములు?

1. గరిష్ట పరిమితుల భూముల కన్నా పంపిణీ అత్యధికం

2. ప్రభుత్వ భూముల వాటా కన్నా అత్యధికం

3. అడవుల భూముల వాటా అత్యధికం

4. ఇవీ ఏవీ కావు

133. 1991-2001 దశకంలో ఆంధ్ర ప్రదేశ్ జనాభా చక్రవృద్ధి రేటు?

1. ఆంధ్ర ప్రదేశ్ రేటు > భారత దేశం

2. ఆంధ్ర ప్రదేశ్ రేటు < భారత దేశం

3. ఆంధ్ర ప్రదేశ్ = భారత దేశం

4. భారత్ కన్న ఆంధ్ర ప్రదేశ్ జనాభా వృద్ధి రేటు 50% అధికం

134. 2001 గణాంకాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రామ పట్టణ ప్రాంత జనాభాల నిష్పత్తి వరుసగా సుమారు

1. 80% : 20% 2. 78% : 22%

3. 73% : 27% 4. 90% : 10%

135. ఆంధ్ర ప్రదేశ్‌లో సహకార సంఘాల వ్యవస్థీకరణ?

1. 2 అంచెలలో (Tier) కలదు

2. 3 అంచెలలో (Tier) కలదు

3. 4 అంచెలలో (Tier) కలదు

4. ఏక అంచెలో (Mono) కలదు

136. 2006 మేక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ ఆక్ట్ ప్రకారం చిన్న పరిశ్రమల స్థిర పెట్టుబడిని పెంచారు?

1. రూ.25 లక్షల నుండి రూ.1 కోటికి

2. రూ. 1 కోటి నుంచి రూ. 2 కోట్లకు

3. రూ. $1\frac{1}{2}$ కోట్ల నుండి రూ. $5\frac{1}{2}$ కోట్లకు

4. రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు

137. 2005-06లో ఆంధ్ర ప్రదేశ్‌లోని కమతాల సంఖ్య సుమారు?

1. 120 లక్షలు 2. 100 లక్షలు

3. 150 లక్షలు 4. 200 లక్షలు

138. 2004-05 సమాచారం ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్‌లో పేదరిక నిష్పత్తి

1. పట్టణ జనాభాలో పట్టణ పేదలు %, గ్రామ జనాభాలో గ్రామీణ పేదల % కన్నా అధికంగా కలదు

2. పట్టణ పేదల % < గ్రామీణ పేదల %

3. పట్టణ పేదల % గ్రామీణ పేదల % దాదాపు సమానం

4. పైవాటిలో ఏదీ కాదు

139. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో సమాచార సాంకేతిక (I.T.) రంగం సుమారు ఇంతమంది వ్యక్తులకు పని కల్పిస్తున్నది?

1. 1 కోటి 2. 2 కోట్లు

3. 3 కోట్లు 4. $\frac{1}{2}$ కోటి

140. ఇటీవలి ఆంధ్ర ప్రదేశ్ పంచ వర్ష ప్రణాళికలలో సమాచార అభివృద్ధికి కేటాయించిన వాటా సుమారు?

1. 10%

2. 5%

3. అతిస్వల్పం లేదా శూన్యం

4. 15%

141. ఆంధ్ర ప్రదేశ్ పంచ వర్ష ప్రణాళికల విత్తం చాలా వరకు దీని నుండి లభిస్తుంది?

1. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ల మిగులు నుంచి

2. కేంద్ర ప్రభుత్వ సహాయము రుణాలను కలిపి

3. విదేశ నిధుల నుండి

4. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి

142. 2001-02తో పోల్చినచో ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో సహకార సంఘాల సంఖ్య?

1. పెరిగింది

2. తగ్గింది

3. దాదాపు స్థిరము

4. 2001-02 స్థాయిలో సగానికి తగ్గింది

143. ఆంధ్ర ప్రదేశ్‌లో చట్టం ప్రకారం ఒక కుటుంబం కలిగి ఉండగల గరిష్ట భూ పరిమితి?

1. అత్యుత్తమ భూమి 54 ఎకరాలు

2. A శ్రేణి భూమి 54 హెక్టార్లు

3. K శ్రేణి భూమి 54 ఎకరాలు

4. K శ్రేణి భూమి 54 హెక్టార్లు

144. కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రధానంగా క్రింది దానితో సంబంధం కలిగి ఉంది?

1. గరిష్ట పరిమితుల మిగులు భూమి

2. ప్రభుత్వము అసైన్డ్ (Assigned)నిర్ణయించిన భూమి

3. జాతి తెగల (ట్రైబల్) సంస్కరణలు

4. షెడ్యూల్డ్ కులాల (SC) సంస్కరణలు

145. 1894 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి క్రింది భూమిని తీసుకొనే అర్హత కలదు?

1. కార్పొరేట్ రంగం నుంచి భూమి తీసుకోవడం
2. సంపన్న కుటుంబాల నుంచి భూసేకరణ
3. ప్రైవేటు ఉద్దేశానికి ఎవరి నుంచైన భూసేకరణ
4. ప్రజల ఉపయోగానికి ఎవరి నుంచైన భూసేకరణ

146. స్థిర ధరలలో జి.డి.పి. ఆంధ్ర ప్రదేశ్ యొక్క జి.ఎస్.డి.పి. (GSDP) లను అంచనా వేయడానికి, ప్రస్తుత కాలంలో పరిగణించే ఆధారం?

1. 1990-91
2. 1993-94
3. 1999-2000
4. 2000-01

147. ఇందిరమ్మ (Indiramma) పథకం సంపూర్ణ అర్థం?

1. ఇందిరాగాంధీ స్మారకార్థం అమలు చేసే అభివృద్ధి పథకాలు
2. ఇండియన్ నేషనల్ డైరెక్టు-ఇండైరెక్ట్ రూరల్ ఏరియాస్ అండ్ మల్టీ మోడల్ ఏరియాస్
3. రూరల్ ఏరియాలలో మరియు మాడల్ మునిసిపల్ ఏరియాలలో ఇంటెగ్రేటెడ్ నావెల్ డెవలప్‌మెంట్
4. పైవాటిలో ఏదీ కాదు

148. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో

1. ఒకే ఒక ఐ.ఐ.ఐ.టి. హైదరాబాద్‌లో కలదు
2. ఒకే ఒక ఐ.ఐ.ఐ.టి. విశాఖపట్టణంలో కలదు
3. రెండు ఐ.ఐ.ఐ.టి. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో కలదు
4. మూడు ఐ.ఐ.ఐ.టి.లు మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో కలదు

149. ఆంధ్ర ప్రదేశ్ వంటి ఒక రాష్ట్రానికి, 11వ పంచవర్ష ప్రణాళికలో ఉపలబ్ధిలు సాధించడానికి మానిటరబుల్ (Monitorable) లక్ష్యాల సంఖ్య?

1. 10
2. 13
3. 27
4. 5

150. ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటన?

1. ప్రత్యక్ష ఉద్యోగిత కలుగిస్తున్నది
2. పరోక్ష ఉద్యోగిత ప్రత్యక్ష ఉద్యోగితకన్న చాలా అధికంగా కలిగించుట
3. విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదిస్తున్నాము
4. అన్నీ సరి అయినవే